

ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

గురువారం 26-11-2026 పేజీలు : 16



సంగారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగ్గారెడ్డి కుమారుడు భరత్ సాయిరెడ్డి-పలక్,వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .

రైతులకు మెరుగైన సేవలే ధ్యేయం..

- భిక్కనూరు సొసైటీ అడుగులు!
- తొలి సమావేశంలో రైతు ప్రయోజనాలపై చర్చ..
- ఎరువులు, విత్తనాల లభ్యతకు ప్రాధాన్యం

16 పేజీలో...

'అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన'

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు ,భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

మందమర్రి, నవంబర్ 25 (విజన్ ఆంధ్ర) : రెండేళ్లలో మందమర్రి పట్టణంలోని ప్రతి కాలనీలో సి.సి రోడ్లు,డ్రైనేజీ సౌకర్యాలు కల్పిస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు ,భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి 1 కోటి 93 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ సి.సి రోడ్ల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు,అధికారులతో కలిసి ప్రారంభోత్సవం,శంకుస్థాపన చేశారు.



11 పేజీలో...

భూ సర్వే అవగాహన సదస్సు

2 పేజీలో...

ఉన్నత విద్యారంగ రూపాంతరానికి కీలక ముందడుగు

- ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు నిధుల సమీకరణలో ప్రత్యేక వేదిక
- హెరిఫ్ ఫౌండేషన్ ఏర్పాటును వెల్లడించిన ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకృష్ణ రెడ్డి

16 పేజీలో...



హైదరాబాద్ నవంబర్ (25) విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణ రెడ్డి ప్రభుత్వ విశ్వ విద్యాలయాల్లో పరిశోధన, ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యామ్నాయ నిధులను సమీకరించే లక్ష్యంతో హయ్యర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (హెరిఫ్)ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

గ్రామీణ ప్రజలు బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- ఆర్‌బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్

15 పేజీలో...

గురుకుల హాస్టల్‌లో తీవ్ర కలకలం

- బాత్రూంలో మగ శిశువుకు జన్మనిచ్చిన విద్యార్థిని

మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 25(విజన్ ఆంధ్ర) :

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళ డిగ్రీ గురుకుల కళాశాల హాస్టల్ లో విద్యార్థిని ప్రసవించడం కలకలం రేపింది బుధవారం హాస్టల్ బాత్రూంలో మగ శిశువుకు జన్మనివ్వ గా పుట్టిన వెంటనే శిశువు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

15 పేజీలో...

సోయాబీన్ పరిశోధనకు అంతర్జాతీయ గుర్తింపు

2 పేజీలో...



రుద్రారంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమం

మల్హర్ నవంబర్ 25 (విజన్ ఆంధ్ర): రుద్రారం గ్రామ పంచాయతీలో ఈరోజు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో క్రాంతికుమార్, రుద్రారం సర్పంచ్ చంద్రగిరి సంపత్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య, ఉప సర్పంచ్ బడితెల కుమారస్వామి పాల్గొన్నారు.అలాగే వార్డు సభ్యులు గాది గట్టయ్య, చంద్రగిరి అశోక్, మోతుకూరి సంధ్య, మహేష్, బసీకి అశోక్, జాడి అనసూర్య, సమ్మయ్య, మందోట రాజబాబు తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు, ప్రజలకు అందించే ప్రయోజనాలపై కార్యక్రమం నిర్వహించారు.

తాడిచెర్ల పాత బస్టాండ్‌లో నేడు జీరో బ్యాలెన్స్ ఖాతాల నమోదు



మల్హర్ నవంబర్25 (విజన్ ఆంధ్ర): తాడిచెర్ల గ్రామంలోని పాత బస్టాండ్ వద్ద ఈరోజు మంథని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో జీరో బ్యాలెన్స్ ఖాతాలు ప్రారంభించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ పాల్గొని ఖాతాలు తెరవనున్నారు. ఆసక్తి గల గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భూ సర్వే అవగాహన సదస్సు

కొమురవెల్లి, నవంబర్ 25(విజన్ ఆంధ్ర): కొమురవెల్లి మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి భూ సర్వే లో భాగంగా అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది.రీ సర్వే లో ఎదురయ్యే సమస్యలు సర్వే చేసే విధానం రైతులకు క్లుప్తంగా అర్థమయ్యే విధంగా తహసిల్దార్, భూ సర్వేయర్ రైతులకు వివరించారు. తహసిల్దార్ మాట్లాడుతూ సర్వే జరిగే సమయంలో రైతులు వారికి కేటాయించిన టోకెన్ ప్రకారం ఆయా సమయంలో వారి భూమిలో సర్వేయర్లకు సహకరించాలని కోరారు. ఎలాంటి సమస్యలు ఉన్న సర్వేయర్ల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. త్వరలోనే సర్వే తేదీలను ప్రకటిస్తారని , సమాచారం అందిస్తామని తెలిపారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమాన్ని ప్రారంభించారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఇట్టి జీవిత బీమాను చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దివ్య తో పాటుగా మండల స్పెషల్ ఆఫీసర్, భూ సర్వేయర్, కొమురవెల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ కరుణాకర్, గ్రామ సర్పంచ్ పద్మ ఆంజనేయులు, వార్డ్ మెంబర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



ఆత్మవిశ్వాసం, వక్తృత్వ నైపుణ్యాలకు వేదికగా మాస్టర్ ఓరేటర్ కాంటెస్ట్

నిర్మల్‌లో నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా గ్రాండ్ ఫినాలే

బైంసా, నవంబర్ 25: విజన్ ఆంధ్ర నిర్మల్‌లోని నారాయణ పాఠశాలలో మాస్టర్ ఓరేటర్ కాంటెస్ట్ (ఎంఓసీ) సీజన్-7 జోనల్ స్థాయి గ్రాండ్ ఫినాలేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జోన్ పరిధిలోని బైంసా, నిర్మల్, ఆదిలాబాద్ నారాయణ పాఠశాలలకు చెందిన ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులు పాల్గొని తమ వక్తృత్వ ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఏజీఎం ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, వక్తృత్వ నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే తమ ఆలోచనలను ధైర్యంగా వ్యక్తపరిచేలా ఇటువంటి కార్యక్రమాలుఉ పయోగపడతాయన్నారు.పడతాయన్నారు.ఈ-చాంప్స్ పరిశోధన, అభివృద్ధి విభాగం అధివతి వనిత విద్యార్థుల ప్రతిభను



అభినందిస్తూ,భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాళ్లు, కోఆర్డినేటర్, న్యాయనిర్ణేతలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సోయాబీన్ పరిశోధనకు అంతర్జాతీయ గుర్తింపు

సైంటిఫిక్ రిపోర్ట్స్‌లో ముథోల్ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ దినేశ్ ఆకుల పరిశోధన ప్రచురణ

ముథోల్: నవంబర్ 25:విజన్ ఆంధ్ర. సోయాబీన్ పంటలో అధిక దిగుబడినిచ్చే, వాతావరణ మార్పులను తట్టుకునే జన్యురకాల గుర్తింపుపై ముథోల్ వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ దినేశ్ ఆకుల చేపట్టిన పరిశోధనకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ఆయన పరిశోధనా వ్యాసం ప్రపంచ ప్రఖ్యాత పరిశోధనా పత్రిక లిసైంటిఫిక్ రిపోర్ట్స్‌లిలో నవంబర్ 23న ప్రచురితమైంది.ఆఫ్ సీజన్‌లో సోయాబీన్ సాగుకు అనువైన స్థిరమైన జన్యురకాలను గుర్తించేందుకు రెండేళ్లపాటు 50 రకాల సోయాబీన్ వంగడాలను ఎనిమిది వేర్వేరు వాతావరణ పరిస్థితుల్లో పరిశీలించారు. ఈ పరిశోధనలో నవంబర్ రెండో పక్షంలో విత్తిన పంటలో అత్యధిక సగటు దిగుబడి నమోదైనట్లు గుర్తించారు.ఐవీటీ-వై-32, ఏఎస్‌బీ-101, జేఎస్-335, ఏఎస్‌బీ-93, డీఎస్‌బీ-23 తదితర ఎనిమిది రకాలు అధిక దిగుబడితో పాటు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా స్థిరమైన పనితీరును కనబరిచినట్లు పరిశోధనలో వెల్లడైంది. ముఖ్యంగా ఐవీటీ-వై-32, ఏఎస్‌బీ-101, ఏఎస్‌బీ-93 రకాలు మెరుగైన స్థిరత్వాన్ని



ప్రదర్శించాయి.ఈ పరిశోధన భవిష్యత్తులో నూతన సోయాబీన్ వంగడాల అభివృద్ధికి, ఆఫ్ సీజన్ సాగులో రైతులకు మేలు చేసే రకాల రూపకల్పనకు దోహదపడనుంది. ఈ పరిశోధనలో డాక్టర్ దినేశ్ ఆకులతో పాటు వనిశ్రీ సత్తారు, రాజేందర్ రెడ్డి ముస్కు, బాలాజీ నాయక్ బనోత్, సంతోష్ రాథోడ్ తదితరులు భాగస్వాములయ్యారు. ముథోల్ వ్యవసాయ పరిశోధనాకేంద్రంశాస్త్రవేత్త పరిశోధనకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడంపై వ్యవసాయ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

ప్రజలు ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- సర్పంచ్ బూర్గు మధుమోహన్

కుకునూరుపల్లి, నవంబర్ 25, విజన్ ఆంధ్ర:
ఇందిరమ్మ కుటుంబ బీమాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మధు మోహన్ అన్నారు. మండల పరిధిలోని మేదినీపూర్ గ్రామంలో బుధవారం సర్పంచ్ బూర్గు మధుమోహన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ జీవిత బీమా పథకం లబ్ధిదారుల వివరాల నమోదు చేపట్టారు. తెల్ల రేషన్ కార్డులు కలిగిన అర్హులైన కుటుంబాల వివరాలను సిబ్బంది ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవనీత, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



జీడికల్ దేవస్థాన ధర్మకర్తగా నియమితులైన

కళ్లెం మల్లేష్‌కు ఘన సన్మానం

ఆత్మీయ మిత్రుడికి శాలువా కప్పి అభినందనలు

తెలిపిన మాజీ దేవస్థాన డైరెక్టర్ భాస్వాగని నరేష్ గౌడ్

లింగాల గణపురం, నవంబర్ 25 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని జీడికల్ శ్రీ వీరాచల రామచంద్ర స్వామి దేవస్థాన ధర్మకర్తగా నియమితులైన తన ఆత్మీయ మిత్రుడు కళ్లెం మల్లేష్‌ను మాజీ దేవస్థాన డైరెక్టర్ భాస్వాగని నరేష్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లేష్‌కు శాలువా కప్పి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. దేవస్థాన ధర్మకర్తగా బాధ్యతలు చేపట్టనున్న కళ్లెం మల్లేష్ ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక సేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, మిత్రులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన అయిత ప్రకాష్ రెడ్డి



మల్హర్, నవంబర్ 25 (విజన్ ఆంధ్ర): మల్హర్ మండలం కొయ్యూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కాసర్ల అహల్య దేవి దశదిన కర్మ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అహల్య దేవి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మూసీ కంటే ముందు రైతుల కన్నీళ్లు తుడవండి

- ప్రభుత్వ నిధులు అన్నదాతలకు ఉపయోగపడాలి

- అన్నదాతలను ఆర్థిక ప్రయోజనం చేకూర్చాలి

- ఎల్-నినో ముప్పు పొంచి ఉన్నా ప్రత్యామ్నాయ చర్యలేవీ?

- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కొట్టాల యాదగిరి



గజ్వేల్, 25 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : ఎల్-నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ పరిస్థితిని ఎదుర్కొనేందుకు తీసుకుంటున్న ప్రత్యామ్నాయ చర్యలేమిటో ప్రజలకు స్పష్టం చేయాలని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు, గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి కొట్టాల యాదగిరి ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూసీ నది ప్రక్షాళన పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడంపై చూపుతున్న శ్రద్ధలో కొంతైనా రైతుల సంక్షేమంపై చూపాలని హితవు పలికారు. రైతులకు సాగునీటి వసతి కల్పించడం, విద్యుత్ కోతలను నివారించడం, రాబోయే నీటి కొరతను అధిగమించేందుకు ముందస్తు ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించడం ప్రభుత్వ తక్షణ కర్తవ్యమని స్పష్టం చేశారు. వచ్చే సీజన్‌లో రైతులకు సరిపడా సాగునీరు అందించి, పంటల దిగుబడికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజలకు, ముఖ్యంగా అన్నదాతలకు ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. మూసీ ప్రక్షాళన కంటే ముందు రైతుల కన్నీళ్లు తుడిచి, వారు ఆర్థికంగా లబ్ధి పొందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

జిల్లాస్థాయి రన్నింగ్ పోటీల్లో అక్షర ప్రతిభ

- ఎంపీపీఎస్ రూపాపూర్ ఎస్సీ పాఠశాల విద్యార్థినికి బహుమతి



నార్నూర్, నవంబర్ 25(విజన్ ఆంధ్ర): చదువుతోపాటు క్రీడా రంగంలోనూ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి రన్నింగ్ పోటీల్లో బహుమతి సాధించిన డోర్లే అక్షరను ఎంపీపీఎస్ రూపాపూర్ ఎస్సీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుకారం అభినందించారు. రూపాపూర్ ఎస్సీ పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించిన అక్షర ప్రస్తుతం మైనార్టీ గురుకుల పాఠశాలలో సీటు పొంది విద్యనభ్యసిస్తోంది. తాజాగా జిల్లా స్థాయిలో నిర్వహించిన రన్నింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి బహుమతి గెలుచుకోవడం పట్ల పూర్వ పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు తుకారం మాట్లాడుతూ.. అక్షర భవిష్యత్తులో విద్యతోపాటు క్రీడలు, ఇతర రంగాల్లోనూ మరింత రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. అక్షరకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థుల తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు.

రాజ్యాంగ పరిరక్షణకు బహుజనులంతా ఐక్య పోరాటాలకు సైతం సిద్ధం కావాలి

- కాకతీయ యూనివర్సిటీ బహుజన విద్యార్థి సంఘ నాయకుడు మంకాల మల్లేష్

- చలో హైదరాబాద్ రాజ్యాంగ దినోత్సవ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 25(విజన్ ఆంధ్ర) ఒకటి రెండు కులాల చేతుల్లో రాజ్యపాలన ఉండకూడదని.. బహుజనులందరూ పాలకులు కావాలనే లక్ష్యంతో అందరికీ సమాన హక్కులు కల్పించాలనే చూడ సంకల్పంతో మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించాడని ఆ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం కోసం... బహుజన రాజ్యం రావడానికి బహుజనులందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కాకతీయ యూనివర్సిటీ బహుజన విద్యార్థి సంఘ నాయకుడు మంకాల మల్లేష్ పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ దినోత్సవ మహాసభ పోస్టర్లను హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్, తొర్రూరు మాజీ ఎంపీటీసీ మంగళపల్లి ఆశయ్య, బారాస పెద్దవంగర మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, అంబేద్కర్ ఇస్తూ డాక్టర్ ధర్మారపు నాగయ్య, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు రాయిశెట్టి యాకేందర్, జర్నలిస్టులు వెల్తూరి పూర్ణచందర్, మంగళపల్లి నాగరాజులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు న్యాయవాది, బహుజన సేన వ్యవస్థాపకులు డాక్టర్ కదిరే కృష్ణ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించే రాజ్యాంగ దినోత్సవ మహాసభ గురువారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం కల్పించిందని తెలిపారు. మహనీయుల ఆశయాలు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడు కోవడంతో పాటు బహుజన సమాజంలో రాజ్యాంగంపై అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బడుగు, బలహీన వర్గాలు, దళితులు, గిరిజనులు, బీసీలు, మైనారిటీలు, మహిళలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌లో జరిగే రాజ్యాంగ దినోత్సవ మహాసభకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్. వాదులు చిలుక మల్లేష్, మంగళపెల్లి బాలాజీ, రాయిశెట్టి రాజశేఖర్, మంగళపెల్లి ప్రతాప్, పట్టణ అధ్యక్షులు మంగళపెల్లి సుధాకర్, మంగళపెల్లి మురళి, మంగళపెల్లి చంటి, మంగళపెల్లి ప్రకాష్, సాయిలు, దర్గయ్య, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో గల్లంతైన యువకుడు మృతి

- మూడు రోజులుగా కొనసాగిన గాలింపు.. మంగళవారం నీటిపై తేలిన మృతదేహం

- కుటుంబంలో తీరని విషాదం.. గ్రామంలో విషాదఛాయలు

గాదిగూడ, నవంబర్ 25(విజన్ ఆంధ్ర):: స్నేహితులతో కలిసి సరదాగా చెరువులో స్నానానికి వెళ్లిన ఓ యువకుడు నీటిలో గల్లంతై చివరకు విగతజీవిగా బయటపడిన ఘటన గాదిగూడ మండలంలోని సెడ్వై గ్రామంలో విషాదాన్ని నింపింది. గ్రామానికి చెందిన కొడప భీమరావు (22) గత ఆదివారం గ్రామ సమీపంలోని చెరువులో స్నానం చేసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో గల్లంతయ్యాడు. గ్రామానికి చెందిన కొంతమంది యువకులతో కలిసి చెరువు వద్దకు వెళ్లిన భీమరావు స్నానం చేసేందుకు నీటిలో దిగాడు. ఈ క్రమంలో అతడు నీటిలో మునిగి కనిపించకుండా పోవడంతో తోటి యువకులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. అప్పటి నుంచి పోలీసులు గజ ఈతగాళ్ల సహాయంతో చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. ఆదివారం నుంచి సోమవారం వరకు ఎంతగా వెతికినా ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఎస్సై ఈశ్వర్ ఆధ్వర్యంలో కొనసాగిన గాలింపు చర్యల సమయంలో ఉదయం 10.30 గంటల ప్రాంతంలో భీమరావు మృతదేహం నీటిపైకి తేలడంతో గుర్తించి బయటకు తీశారు. చేతికి అందిన వయసులోనే యువకుడు మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మూడు రోజులుగా తమ బిడ్డ క్షేమంగా తిరిగి వస్తాడని ఆశగా ఎదురుచూసిన కుటుంబానికి ఈ వార్త తీరని శోకాన్ని మిగిల్చింది. ఈ ఘటనతో సెడ్వై గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

కేసు నమోదు.. దర్యాప్తు

ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గాదిగూడ ఎస్సై ఈశ్వర్ తెలిపారు. చెరువులు, నీటి వనరుల వద్దకు వెళ్లినప్పుడు యువత అప్రమత్తంగా ఉండాలని, ఈతపై సరైన అవగాహన లేకుండా లోతైన నీటిలోకి దిగవద్దని సూచిస్తున్నారు.



అనుమతులు లేని నిర్మాణ పనులను నిలిపివేయాలని వినతి



నర్సాపూర్, నవంబర్ 25: విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మండలం తురాటి గ్రామంలో అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ బాధితులు గ్రామపంచాయతీ కార్యదర్శి ఆకాష్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. వివరాల్లోకి వెళితే.. అమ్ముల రాజవ్వకు చెందిన స్థలంలో నవీన్ అనే వ్యక్తి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు బాధితులు ఆరోపించారు. ఈ విషయాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన వారు, వెంటనే స్పందించి నిర్మాణ పనులను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎల్లాయగూడకు వాటర్ ప్లాంట్ మంజూరు

- బాలవికాస ఆధ్వర్యంలో గ్రామసభ.. గ్రామస్తుల హర్షం



కుకునూరుపల్లి, నవంబర్ 25, విజన్ ఆంధ్ర : మండల పరిధిలోని ఎల్లాయగూడ గ్రామానికి బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ మంజూరైంది. బుధవారం సర్పంచ్ సున్నం సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో సంస్థ ప్రతినిధులు ఈ విషయాన్ని ప్రకటించారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుదర్శన్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. వాటర్ ప్లాంట్ మంజూరుపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాసపాక జానీ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

జీవిత బీమా పత్రాల పంపిణీ



కుకునూరుపల్లి, నవంబర్25, విజన్ ఆంధ్ర: కుకునూరుపల్లి మండల కేంద్రంలో మహిళలకు జీవిత బీమా పత్రాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కొంతం కర్ణాకర్, ఉపసర్పంచ్ దొంతి సత్తయ్య పాల్గొని లబ్ధిదారులకు బీమా పత్రాలను అందజేశారు. పలువురు మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక భరోసా..

- 14వ వార్డులో ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభం

- రూ. 5 లక్షల బీమా పథకంలో పేర్లు నమోదు చేసుకోండి

- కుటుంబ పెద్దకు ఆపద వస్తే అండగా ప్రభుత్వం..

- 20 వార్డుల్లో ప్రత్యేక నమోదు శిబిరాలు

- మున్సిపల్ చైర్ పర్సన్ చందన రవీందర్

- 14వ వార్డు కౌన్సిలర్ గుంటుకు లక్ష్మి శ్రీనివాస్



గజ్వేల్, 25 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ చందన రవీందర్, 14వ వార్డు కౌన్సిలర్ గుంటుకు లక్ష్మి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ చందన రవీందర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం'లో అర్హులైన ప్రతి ఒక్కరూ విధిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మున్సిపల్ పరిధిలోని మొత్తం 20 వార్డులలో ప్రత్యేక నమోదు శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తికి అనుకోని ఆపద సంభవిస్తే ఆ కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమన్నారు. కుటుంబాన్ని పోషించే 18 నుండి 59 ఏళ్ల మధ్య వయసు గల సభ్యులు బీమా పొందేందుకు అర్హులు. వయసు ధ్రువీకరణ కోసం ఆధార్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటారన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలందరూ తమ రేషన్ కార్డు, ఆధార్ కార్డు నకళ్లతో సమీపంలోని వార్డు నమోదు శిబిరాలకు వెళ్లి తమ పేర్లను నమోదు చేసుకోవాలని చైర్ పర్సన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల బీమా రక్షణ

- 17వ వార్డులో కుటుంబ జీవిత బీమా నమోదు ప్రారంభం

- వార్డు శిబిరాల్లో బీమా నమోదుకు అవకాశం

- వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కర్ పద్మాబాయ్ నర్సింగరావు



గజ్వేల్, 25 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కర్ పద్మాబాయ్ నర్సింగరావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రతి రైతుకు జీవిత బీమా కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. అదే తరహాలో ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని అర్హత గల కుటుంబాలకు రూ. 5 లక్షల వరకు జీవిత బీమా రక్షణ కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమన్నారు. కుటుంబాన్ని పోషించే (కుటుంబ పెద్ద) 18 నుండి 59 ఏళ్ల వయస్సు గల సభ్యులు ఈ బీమా పథకానికి అర్హులుగా ప్రతిపాదించబడతారన్నారు. ప్రజల సౌకర్యార్థం మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో ప్రత్యేక నమోదు శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అర్హులైన వారందరూ తమ రేషన్ కార్డు మరియు ఆధార్ కార్డు నకళ్లతో సమీపంలోని వార్డు శిబిరాలకు వెళ్లి తప్పనిసరిగా పేర్లు నమోదు చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరం

నిబంధనలు అతిక్రమించిన వారికి చర్యలు తప్పవు

భూపాలపల్లి నవంబర్ 25 (విజన్ ఆంధ్ర)లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరమని పరీక్ష చేయించిన వారు, చేసిన వారు,ప్రోత్సహించిన వారు,శిక్షార్హులు అవుతారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ స్పష్టం చేశారు.జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు,జిల్లాలో ప్రస్తుతం 13 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని ఇందులో ఐదు ప్రభుత్వాధీనంలో 8 ప్రైవేట్ సెంటర్లో పనిచేస్తున్నాయని తెలిపారు, లింగ నిర్ధారణ పరీక్షల నిరోధంపై దృష్టి పెట్టాలన్నారు. పరీక్షలు చేయకూడదని లింగ నిద్దరణ పరీక్ష నిషేధ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు అలా చేసిన చేయించి ప్రోత్సహించిన వారికి మూడేళ్లు జైలు శిక్షతోపాటు రూపాయలు 50 వేల జరిమానా విధిస్తారని ఆచరించారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రచన గైనకాలజిస్టు, డాక్టర్ రాజేష్ పీడియాట్రిషన్, సోషల్ వర్కర్లు, డెమో శ్రీదేవి మొదలగు వారు పాల్గొన్నారు.

ప్రజా అవసరాల భూములను వేలం వేస్తే సహించేది లేదు

- ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ప్రజా ఉద్యమం తప్పదు

- జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమకుమార్



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 26:ప్రజా అవసరాల కోసం కేటాయించిన ప్రభుత్వ భూములను వేలం వేసి ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే చూస్తూ ఊరుకునేది లేదని తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకవైపు హైడ్రా ద్వారా ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుంచి కాపాడటం అభినందనీయమని, మరోవైపు పేద, మధ్యతరగతి ప్రజల అవసరాల కోసం కేటాయించిన హౌసింగ్ బోర్డు స్థలాలతో పాటు కూకట్‌పల్లిలోని ట్రక్ పార్క్ భూములను వేలం వేసి ప్రైవేటు వ్యక్తులకు విక్రయించాలనుకోవడం దారుణమని విమర్శించారు.కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, యువతకు సరైన ఆటస్థలాలు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా అవసరాలకు ఉపయోగపడాల్సిన స్థలాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములను ప్రజా సౌకర్యాల కల్పనకు వినియోగించాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ అధికారులు భూముల వేలం విషయంలో తమ వైఖరిని మార్చుకోవాలని, లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రజా సంక్షేమానికి, ప్రభుత్వ భూముల పరిరక్షణకు విఘాతం కలిగించే నిర్ణయాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలను ఏకం చేసి వేలం ప్రక్రియను అడ్డుకుంటామని ముమ్మారెడ్డి ప్రేమకుమార్ స్పష్టం చేశారు.

చించల గ్రామంలో నెట్‌వర్క్ సమస్య పరిష్కారానికి ఎంపీకి వినతి



ముధోల్, నవంబర్ 25: విజన్ ఆంధ్ర : ముధోల్ మండలంలోని చించల గ్రామంలో నెలకొన్న నెట్‌వర్క్ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ సభ్యుడు గోడం నగేష్‌కు గ్రామ ప్రజాప్రతినిధులు వినతిపత్రం అందజేశారు.

గ్రామంలో నెట్‌వర్క్ సదుపాయం సరిగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సౌకర్యార్థం సమస్యను త్వరగా పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సర్వేష్, ఉప సర్పంచ్ సాయినాథ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు ప్రక్రియ ప్రారంభం



కుకునూరుపల్లి, నవంబర్ 25 విజన్ ఆంధ్ర : కుకునూరుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమానికి అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. గ్రామస్థులు తమ వివరాలను నమోదు చేసుకునేందుకు ముందుకు వస్తున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ అలీ సూచనల మేరకు కార్యక్రమ నిర్వహణకు ఏర్పాట్లు చేపట్టారు.

రైతును రారాజు చేయడం మా లక్ష్యం

- బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం
- రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ



విజన్ ఆంధ్ర ,ఆదిలాబాద్ డెస్క్ : నవంబర్ 25 బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ అధ్యక్షతన పాలక వర్గం సమావేశం బుధవారం నిర్వహించారు

ఈ సందర్భంగా చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ గారు మాట్లాడుతూ రైతు ని రాజు చేయడం మా లక్ష్యం అని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం ఆలోచిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందనే నినాదంతో ప్రభుత్వం పనిచేస్తోందని, జై కిసాన్ అనే నినాదంతో రైతులకు అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు.

రైతులు ఎలాంటి నష్టాలకు గురికాకుండా మార్కెట్ కమిటీ నిరంతరం వారి వెన్నంటే ఉంటుందని తెలిపారు. ప్రతిరోజూ పత్తి కొనుగోళ్లు ఆన్ లైన్ విధానంలో పారదర్శకంగా జరుగుతున్నాయని, కొనుగోలు పూర్తయిన వెంటనే మార్కెట్ ఫీజును నిబంధనల ప్రకారం జమ చేస్తున్నామని వివరించారు గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మార్కెట్ ఫీజు ఏడు లక్షల రూపాయలు అధికంగా వసూలైందని తెలిపారు. కరువు ప్రభావంతో పంట దిగుబడులు తగ్గినప్పటికీ, జరిగిన కొనుగోళ్లపై మార్కెట్ ఫీజు వసూలు చేయడం జరిగిందని చెప్పారూ మార్కెట్ కమిటీ తన పరిధిలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని పేర్కొన్నారు. రైతులకు ఎక్కడైనా అన్యాయం జరిగినా, తూకం విషయంలో ఎవరైనా మోసాలకు పాల్పడినా రైతులు వెంటనే మార్కెట్ కమిటీ దృష్టికి తీసుకురావాలని, అటువంటి ఫిర్యాదులపై తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలిటి మోహన్ రెడ్డి మార్కెట్ కమిటీ సభ్యులు జింగాల భోజన్న ఇట్టిడి సత్యనారాయణ రెడ్డి మునీశ్వర్ సోమన్న నడికుంటా అనిత కైలాష్ కుమార్ ఆత్రం నగేష్ మల్లెపూల విజయ్ నందకుమార్ ఎస్ కే యూసఫ్ కైలాస్ మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు

ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యం

– గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ డా. జి. జానకి షర్మిల



భైంసా, నవంబర్ 25: విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, చట్టప్రకారం చర్యలు తీసుకుంటూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.కుటుంబ సమస్యలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలతో మాట్లాడి కౌన్సెలింగ్ నిర్వహించారు. పరస్పర అవగాహనతో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. భైంసాలోనే కౌన్సెలింగ్ సదుపాయం కల్పించడంతో బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు.గతంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలలో వచ్చిన ఫిర్యాదుల్లో ఇంకా పరిష్కారం కానివాటిపై ఎస్పీ సమీక్షించారు. పెండింగ్ ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులకు సూచించారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు గ్రీవెన్స్ డే మంచి అవకాశమని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్, తానూర్ ఎస్సై జుబేర్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్కొండ లో ఆక్ర మిత గ్రామ పంచాయతీ భూమిని రిటైర్డ్ ఉద్యోగులకు కేటాయించాలని విజ్ఞప్తి

బాల్కొండ (నిజామాబాదు జిల్లా) విజన్ ఆంధ్ర నవంబర్ 25:-నిజామాబాదు జిల్లా బాల్కొండ భూ కబ్జాలకు పెట్టింది పేరు, కోట్ల విలువ చేసె ప్రభుత్వ భూమి(గ్రామ పంచాయతీ భూమి) కొందరు నాయకులు ఆక్రమించి అక్రమ నిర్మాణం చేస్తున్నారు.ఇట్టి గ్రామ పంచాయతీ ఓపెన్ స్థలాన్ని రిటైర్డ్ ఉద్యోగుల, సినియర్ సీటీజన్స్ భవన నిర్మానానికి కేటాయించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంగం, సీనియర్ సిటిజన్స్ సంగం అధ్యక్షులు శ్రీనివాస్,కార్యదర్శి
బి. ఆర్. నర్సింగ్ రావు,
కలసి నిజామాబాదు జిల్లా కలెక్టర్ ప్రజా వాణి లో లేఖ నేం.తో 07/2026,తేదీ 09 – 11 – 2026 రోజున,అలాగే తెలంగాణ ముఖ్య మంత్రి కార్యాలయంలోని ముఖ్య మంత్రి సహాయ కార్యదర్శి కే. వెంకటేశ్వర్ రావు గారికి
లేఖ నేం.తో 07/2026,
తేదీ 16-11-2026 రోజున వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ భూమికి సంబదించిన వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామ పంచాయతీ కి చెందిన భూమి సర్వే నం 1340 & 1342 లో వెంచర్ చేయడాని పూర్వ గ్రామ పంచాయతీ కార్య నిర్వాహక అధికారి గులాం మహ్మద్ హయాంలో ఆనాటి గ్రామ పంచాయతీ తీర్మానం తర్వాత బాల్కొండ జీ. పి. లేఖ నేం 78/74,తేదీ10-09-1974, నోట్ ఫైల్ ను పూర్వ జిల్లా కలెక్టర్ బి. కే. పెంటయ్య, ఐ. ఏ. ఎస్, ఎల్. డిస్ / నేం 5853/1974 తేదీ 20-12-1974, ప్రకారంగా వెంచర్ చేసి వేలం పాట ద్వారా ప్లాట్స్ విక్రయించగ రాళ్లతో కూడిన మిగులు భూమిని “ఓపెన్ ప్లేస్ “ గ మార్క్ చేసిన స్థలాలను ఉంచారు.ప్రస్తుత గ్రామ పంచాయతీ వారు
జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా అధికారం ఉంది కదాని ఇష్టం వచ్చినట్టు “ ఫేక్ డాక్యుమెంట్ “ సృష్టించి థర్డ్ పార్టీ ద్వారా క్రయ విక్రయాలు జరిపి అదే “ ఫేక్ డాక్యుమెంట్ తో “ ఫేక్ రిజిస్ట్రేషన్ చేసికొని కోట్లాది రూపాయల విలువ చేసె భూమిలో ఏలా అక్రమ నిర్మాలు చేస్తున్నారో అర్థం కావడం లేదని గ్రామ పౌరులు ఆందోళన చెందు తున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని గ్రామ పంచాయతీ ఓపెన్ స్థలశీ తో పాటు అక్రమ నిర్మాణ స్థలాన్ని స్వాధీనం చేసుకొని సినియర్ సీటీజన్స్ భవన నిర్మాణానికి కేటా యించాలని బాల్కొండ సినియర్ సీటీజన్స్ సభ్యులు కోరుచున్నారు.



డేంజర్ జోన్ బాధితుల దరఖాస్తుల స్వీకరణ



మల్హర్, నవంబర్ 25 (విజన్ ఆంధ్ర): మల్హర్ మండలం తాడిచెర్ల గ్రామంలో డేంజర్ జోన్‌కు సంబంధించి గతంలో దరఖాస్తు చేసుకోలేకపోయిన బాధితుల నుంచి మంగళవారం దరఖాస్తులు స్వీకరించారు. మండల గిర్దావర్ జూపాక నరేష్, గ్రామ పాలన అధికారి గొట్టం నరేష్ ఆధ్వర్యంలో తప్పిపోయిన వారి దరఖాస్తులను స్వీకరించి నమోదు చేసుకున్నారు. అర్హులైన బాధితులకు న్యాయం జరిగేలా దరఖాస్తుల ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు.

విద్యాసంస్థల సమీపంలో పోలీసుల తనిఖీలు

- దుకాణదారులకు నోటీసులు జారీ చేసిన ఎస్పీ జానకి షర్మిల

బైంసా : నవంబర్ 25 (విజన్ ఆంధ్ర): జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన గంజాయి గస్తీ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల నిర్మల్, బైంసా పట్టణాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలల సమీపంలోని దుకాణాలను పరిశీలించి, నిబంధనలు ఉల్లంఘించకుండా చూడాలని దుకాణదారులకు సూచించారు. 18 ఏళ్లలోపు వారికి పొగాకు ఉత్పత్తులు విక్రయించరాదని, విద్యాసంస్థలకు 100 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు నిషేధమని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన దుకాణదారులకు నోటీసులు జారీ చేయించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, టౌన్ సీఐ సమ్మయ్య, బైంసా సీఐలు సాయికుమార్, ప్రవీణ్, రవీందర్ నాయక్, దీపక్‌తో పాటు ఎస్ఐలు పాల్గొన్నారు.

యువత భవిష్యత్తును కాపాడేందుకు తల్లిదండ్రులు, వ్యాపారులు



పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. మాదకద్రవ్యాల అక్రమ విక్రయాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. జిల్లాను మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దేందుకు పోలీసు శాఖ కృషి చేస్తుందని తెలిపారు.

మహ్మదాపూర్ గ్రామంలో ఖేత్ బచావో అభియాన్, ఆరుతడి పంటలసాగుపై అవగాహన

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 25 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గ్రామంలో బుధవారం రోజున రైతులకు ఖేత్ బచావో అభియాన్,ఆరుతడి పంటల సాగుపై మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారి స్వామి మాట్లాడుతూ సాగు భూమి సంరక్షణ చర్యలు,యాసంగి సీజన్ లో ఎల్‌నినో ప్రభావం వల్ల సాగు నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున తక్కువ నీటితో సాగు అయ్యే ఆరుతడి పంటలు సాగు



చేసుకోవాలని సూచించారు.రబీ సీజన్‌లో ఆయిల్‌సీడ్ పంటల ప్రాధాన్యత,సాగు విధానం గురించి వివరించారు.అలానే ఖరీఫ్ పంట అవశేషాలను కాల్చకుడదన్నారు.పంట అవశేషాలను నేలలో కలియదున్నడం వలన నేలలో భూసారం పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహ్మదాపూర్ సర్పంచ్ జిల్లెల తిరుమలతిరుపతి రెడ్డి,ఉప సర్పంచ్ కత్తుల సమ్మరాజు,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర రావు,రైతులు పాల్గొన్నారు.

ఈకో సెన్సిటివ్ జోన్ పేరిట ఇసుకపై విధించిన ఆంక్షలు తొలగించాలి

- మండల అభివృద్ధి కమిటీ డిమాండ్

జన్నారం, నవంబర్ 25: (విజన్ ఆంధ్ర) : కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో ఈకో సెన్సిటివ్ జోన్ పేరిట మండలంలో ఇసుకపై అటవీశాఖ అధికారులు విధించిన ఆంక్షలను వెంటనే తొలగించాలని మండల అభివృద్ధి కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం రోజున మండల అభివృద్ధి కమిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జేఏసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవ్వాల్ టైగర్ రిజర్వ్ కోర్ ఏరియా పరిధిలో ఈకో సెన్సిటివ్ జోన్ పేరిట ఆంక్షలు విధించడం మూలంగా మండలంలోని 29 గ్రామపంచాయతీల ప్రజలతో పాటు కోర్ ఏరియా పరిధిలో ఉన్న మిగతా గ్రామాల ప్రజలు ఇసుక దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 14 సంవత్సరాల క్రితం ఏర్పాటైన కవ్వాల్ టైగర్ జోన్ లో విధించిన కఠినమైన ఆంక్షల వల్ల మండలాన్ని ఆనుకుని ప్రవహిస్తున్న గోదావరి



నుండి మౌలిక అవసరాలైన మరుగుదొడ్ల నిర్మాణం నుండి మొదలుకొని రోడ్లు, డ్రైనేజీలు, ఇండ్లు తదితర అవసరాలకు ఇసుకను తేలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక లేక మంచిర్యాల, కాళేశ్వరం లాంటి దూరప్రాంతాల నుండి ఎక్కువ డబ్బులు ఖర్చు చేసి ఇసుకను తెప్పించుకోవలసి వస్తుందని దీనివల్ల ఇండ్ల నిర్మాణ ఖర్చు పెరిగి చాలా మంది ఇండ్లు మధ్యలోనే ఆగిపోయాయని తెలిపారు.

వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి10 కిలో మీటర్ల ఈకో సెన్సిటివ్ జోన్ పరిధిని తగ్గించి ప్రజలందరికీ ఇసుక అందుబాటులో ఉండే విధంగా ఇసుక రీచ్ లు ఏర్పాటు చేయాలని కోరారు. లేని యెడల డిసెంబర్ 1వ తేదీన మండలకేంద్రంలో మండల అభివృద్ధి కమిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టడం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ కన్వీనర్ శ్రీరాముల కొండయ్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జేఏసీ అధ్యక్షులు తాళ్లపెల్లి రాజేశ్వర్,కోడూరు చంద్రయ్య, కనికరపు అశోక్, బైరి తిరుపతి, కే. బుచ్చన్న, యాతం నగేష్, బొంతల లక్ష్మణ్, ఆడెపు లక్ష్మీనారాయణ, శ్రీరాముల గంగాధర్, దుర్గం అమృత రావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం పోరాడితే అక్రమ అరెస్టులా?

- డి. అనిల్ రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

కూకట్‌పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 26:ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన ప్రభుత్వ భూములను వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తూ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, వామపక్ష నాయకుల ఆధ్వర్యంలో కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు, మూసాపేట హుడా ట్రక్ పార్క్, మియాపూర్ ప్రాంతాల్లోని విలువైన ప్రభుత్వ భూముల వేలాన్ని నిరసిస్తూ అమీర్‌పేటలోని హెచ్ఎండీఏ ప్రధాన కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు డి. అనిల్ రెడ్డి పాల్గొని ప్రభుత్వ భూముల విక్రయాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ తన నిరసన గళాన్ని వినిపించారు. ఈ క్రమంలో అనిల్ రెడ్డితో పాటు పొట్ట నరేందర్ యాదవ్, ఆదర్శ్, ప్రదీప్ రెడ్డి, తిలక్ కుమార్, లడ్డు, మనోజ్, మహేష్, శ్రీహర్ష తదితర టీమ్ అనిల్ రెడ్డి మిత్రమండలి సభ్యులు, పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా డి. అనిల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై పోరాటం చేయడం తమకు కొత్తేమీ కాదని, అక్రమ కేసులు పెట్టినా, అరెస్టులు చేసినా ప్రజల కోసం చేసే పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ప్రజల ఆస్తులైన ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రశ్నించడం తమ బాధ్యత అని, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపితే అరెస్టులు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు.ప్రజల ఆస్తులను కాపాడాలని ప్రశ్నించే గొంతులను అరెస్టులతో అణచి వేయలేరని, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ తరఫున తమ పోరాటం నిరంతరం కొనసా గుతుందని డి. అనిల్ రెడ్డి స్పష్టం చేశారు.





మురుగు కాలువల దుస్థితి దుర్గంధంతో ప్రజల అవస్థలు

దౌల్తాబాద్,నవంబర్25 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలో మురుగు నీటి కాలువల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ప్రధాన రహదారుల పక్కన ఉన్న మురుగు కాలువలు పూడుకుపోయి, మురుగు నీరు ముందుకు వెళ్లే మార్గం లేక నిల్వ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా సిద్దిపేట దౌల్తాబాద్ ప్రధాన రహదారి పక్కన, అధికార కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి సమీపంలో ఉన్న మురుగు నీటి కాలువ కుదుకుపోవడంతో మురుగు నీరు పెద్దవత్తున పేరుకుపోయింది. దీంతో ఆ ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లుతూ ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. కాలువలో నీరు నిల్వ ఉండటంతో దోమల బెడద కూడా పెరుగుతోంది. రహదారిపై వెళ్లే వాహనదారులు, పాదచారులు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కాలువ నుంచి వెలువడుతున్న దుర్వాసనతో సమీప నివాసులు, వ్యాపారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. దోమల కారణంగా వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో నిత్యం ప్రజలు, వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రధాన రహదారి పక్కనే ఈ పరిస్థితి నెలకొన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అధికారులు సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి పూడుకుపోయిన మురుగు కాలువలను శుభ్రం చేయించాలని, నిల్వ ఉన్న మురుగు నీటిని తొలగించి దోమల నివారణకు ఫాగింగ్‌తో పాటు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ భూముల విక్రయాన్ని అడ్డుకుంటాం..

– ప్రజా అవసరాలకే వినియోగించాలి:

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

- హెచ్ఎండీఏ కార్యాలయం ముట్టడికి భారీగా తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

- ఎమ్మెల్యే సహా నాయకులు, కార్యకర్తల అరెస్ట్

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 26:ప్రజా అవసరాల కోసం కేటాయించిన ప్రభుత్వ భూములను విక్రయించకుండా భవిష్యత్ తరాల ప్రయోజనాల కోసం పరిరక్షించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. కూకట్‌పల్లిలోని హుడా ట్రక్ పార్క్ భూములు, హౌసింగ్ బోర్డు భూములను వేలం వేయకుండా పార్కులు, ఆటస్థలాలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించాలని ఆయన గత కొన్ని రోజులుగా నిరసన దీక్షలు, ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు.ప్రభుత్వం భూముల వేలం ప్రక్రియను కొనసాగిస్తున్న నేపథ్యంలో బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అమీర్‌పేటలోని హెచ్ఎండీఏ ప్రధాన కార్యాలయం ముట్టడికి తరలివెళ్లారు. ప్రభుత్వ భూముల విక్రయాన్ని నిలిపివేసి ప్రజా ప్రయోజనాలకే వినియోగించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఈ క్రమంలో పోలీసులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేశారు.ఈ నందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులైన ప్రభుత్వ భూములను కా పాడాలని తాము చేస్తున్న పోరాటాన్ని అరెస్టులతో అడ్డు కోలేరని పేర్కొన్నారు. ప్రజా అవనరాలను విన్మరించి భూముల వేలం ప్రక్రియను కొనసాగించడం సరికాదని అన్నారు. ప్రభుత్వ భూములను విక్రయించకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.



ప్రజల పక్షాన తమ పోరాటం నిరంతరం కొన సాగుతుందని స్పష్టం చేశారు.ఈ ముట్టడి కార్యక్రమంలో మహిళా నాయకులు, కార్యకర్తలు, మాజీ కార్పొరేటర్లు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసానే ప్రభుత్వ లక్ష్యం

- 8వ వార్డు లో 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకం నమోదు కార్యక్రమం

- వార్డు కౌన్సిలర్ గూగులోతు రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం

- అర్హులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- 8వ వార్డు కౌన్సిలర్ గూగులోతు రమేష్

గజ్వేల్, 25 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ లో వార్డు కౌన్సిలర్ గూగులోతు రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకం లబ్ధిదారుల వివరాల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని తెల్ల రేషన్ కార్డులు కలిగిన అర్హులైన కుటుంబాల వివరాలను సంబంధిత సిబ్బంది ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ గూగులోతు రమేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు 8వ వార్డు లోని అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ఇందిరమ్మ జీవిత బీమా పథకం నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే మంచి కార్యక్రమమని, అర్హులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమ్ము ఉమేష్ యాదవ్ గూడూరి కరుణాకర్, కొమ్ము దేవేందర్, కిష్టయ్య, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



ఆలయ అభివృద్ధికి ఎంపీ నిధులు కేటాయిస్తా

– ఎంపీ డా. కడియం కావ్య

భక్తులకు మెరుగైన వసతులు కల్పించి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలి

– ఎమ్మెల్యే కడియం శ్రీహరి



లింగాల గణపురం, నవంబర్ 25 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలంలోని చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన జీడికల్ శ్రీ వీరాచల రామచంద్ర స్వామి దేవస్థానాన్ని దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన ప్రభుత్వ సహకారంతో పాటు తన ఎంపీ నిధులను సైతం కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు.

బుధవారం జీడికల్ దేవస్థాన ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎంపీ డా. కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం ఆలయ ఈవో, ఎండోమెంట్ అధికారులు నూతన కమిటీ చైర్మన్ గుర్రం బాలరాజు గౌడ్‌తో పాటు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ జీడికల్ రామచంద్ర స్వామి ఆలయానికి ఎంతో ఘనమైన చరిత్ర, విశిష్టమైన ప్రాశస్త్యం ఉందని తెలిపారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన వసతుల కల్పన కోసం గత మూడేళ్లలో రూ. 3 కోట్ల నిధులు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. జీడికల్ నుంచి జనగామ వరకు రూ. 8 కోట్లతో రహదారి మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. నవంబర్ 23 నుంచి డిసెంబర్ 5 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నూతన కమిటీ సభ్యులు దేవుని సేవకులుగా భావించి అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ జీడికల్ దేవస్థానాన్ని యాదాద్రి, స్వర్ణగిరి వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల స్థాయిలో అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. భక్తులకు శాశ్వత వసతి సౌకర్యాలు కల్పించేందుకు గెస్ట్‌హౌస్‌లు, గెస్ట్‌రూమ్‌లు నిర్మించాలని సూచించారు. ఈసారి బ్రహ్మోత్సవాలకు 40 నుంచి 50 వేల మంది భక్తులు వచ్చినట్లు తెలుస్తోందని, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తే వచ్చే ఏడాది లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే తన ఎంపీ నిధులతో ఆలయం వద్ద హైమాస్ట్ లైట్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ ఆలయ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపీరామ్, తహసీల్దార్, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, ఆలయ ఈవో, నూతన కమిటీ చైర్మన్ గుర్రం బాలరాజు గౌడ్, డైరెక్టర్లు, స్థానిక సర్పంచ్ కొండబోయిన మమత, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



లింగాల గణపురం, నవంబర్ 25 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఖమ్మం--వరంగల్--నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో పలు విషయాలపై మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ గోసంగి కిషన్, ఎస్సీ సెల్ సెక్రెటరీ బైరపాక రాజు, జీడికల్ దేవస్థానం డైరెక్టర్ సంగి నర్సింహులు, బైరపాక జగన్, గుమ్మడవెల్లి గ్రామ యూత్ ఉపాధ్యక్షుడు బోల్లి గట్టయ్య, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ డి.యం



గజ్వేల్, 25 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : డయల్ యువర్ డియం కార్యక్రమాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ ఓ ప్రకటనలో తెలిపారు తేదీ: 26/11/2026 ఉదయం 11:00 గంటల నుంచి 12:00 గంటల వరకు డిపో నలహాలు, ప్రయాణికుల సూచనలు పై 9959226270 నంబరు ఫోన్ చేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ బద్రి నారాయణ కోరారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు

గజ్వేల్, 25 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా చిన్న కుమారుడి వివాహ వేడుకలు హైదరాబాద్‌లోని కొంపల్లిలో గల ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ శుభకార్యానికి సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, గజ్వేల్ బీఆర్ఎస్ నాయకులు ఎన్.సి. సంతోష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులు ఉప్పల సాయి తేజ – వైష్ణవి దంపతులకు పుష్పగుచ్ఛం అందించి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివ, ఉత్తునూరి సంపత్, గుడాల చంద్రశేఖర్, నరేష్‌లతో పాటు పలువురు ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.



జైపూర్ మండలం లో టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం

మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 25 విజన్ ఆంధ్ర టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో జైపూర్ మండలం లోని రెవెన్యూ,పంచాయతీ రాజ్, అగ్రికల్చర్ మరియు ఇతర కార్యాలయం లో పనిచేస్తున్న 40 మంది నాన్ గెజిటెడ్ ఉద్యోగులు సభ్యత్వం తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో టిఎన్జీవో సంఘం ఎల్లవేళలా కృషి చేస్తుందని మరియు మంచిర్యాల జిల్లాలో సభ్యత్వ నమోదు చివరి దశలో ఉందని అతి తొందరలోనే పూర్తి చేసి పూర్తిచేసి రాష్ట్రంలోనే మన మంచిర్యాల జిల్లా మొదటి స్థానంలో ఉంటదని అదేవిదంగా రాష్ట్రం లోనే మంచిర్యాల జిల్లా ఆదర్శంగా ఉండాలని తెలపడం జరిగింది. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టిఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కేంద్ర సంఘం



కార్యదర్శి పొన్న మల్లయ్య అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ మందమర్రి యూనిట్ ఉపాధ్యక్షులు సత్యనారాయణ రెవెన్యూ, పంచాయతీ రాజ్,

సెవెరేజ్ లైన్ పనులకు శ్రీకారం..

కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత: నార్నె శ్రీనివాసరావు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 26: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హైదర్‌నగర్‌లో నూతనంగా చేపట్టనున్న సెవెరేజ్ లైన్ పనులను డివిజన్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు జలమండలి అధికారులు, కాలనీ వాసులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ.. నూతన సెవెరేజ్ లైన్ పనులను ప్రారంభించడంతో పాటు అధికారులతో కలిసి పనులను పరిశీలించినట్లు తెలిపారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకురావాలని జలమండలి అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల నుంచి ప్రజలు అందించిన వినతులు, తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణనలోకి తీసుకుని అత్యవసర ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. చిన్న సమస్య ఏదైనా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ, సమస్యలు లేని



ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని అన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ సహకారంతో హైదర్‌నగర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దుతామని నార్నె శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, సిబ్బంది, మంజీర నీటి సరఫరా లైన్‌మెన్ ఈశ్వర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

'స్మశాన వాటిక పనులు నిలిపివేయాలి'

రామకృష్ణాపూర్, నవంబర్ 25 (విజన్ ఆంధ్ర) : క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 21 వ వార్డు భగత్ సింగ్ నగర్ ఏరియాలో చేపడుతున్న ముస్లిం స్మశాన వాటిక నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. బుధవారం పనులు జరుగుతున్న ప్రదేశానికి చేరుకొని పనులు నిలిపివేయాలని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా నివాసముంటున్న ఇళ్ల సమీపంలో స్మశాన వాటికను ఏర్పాటు చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లకు కాలనీ వాసులు వినతి పత్రాన్ని అందించారు.



బద్దంపల్లిలో వాలీబాల్ టోర్నీ ప్రారంభం

క్రీడాకారులతో కలిసి ఆడిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి నవంబర్ 25 విజన్ ఆంధ్ర: వేమనపల్లి మండలంలోని చామనపల్లి గ్రామపంచాయతీ పరిధి బద్దంపల్లిలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌ను మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి వాలీబాల్ ఆడి యువతలో ఉత్సాహం నింపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయన్నారు. యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. క్రీడాకారులకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువత, క్రీడాభిమానులు పాల్గొన్నారు.





సుగంధం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో 9వ వార్షికోత్సవం

నిజామాబాద్ నవంబర్ 25: (విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలోని కోట గల్లీలో గల బుధవారం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో సుగంధం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో 9వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా స్వామివారి కళ్యాణం పుణ్యవచనం, సుదర్శన హోమం, పూర్ణాహుతి నిర్వహించడం జరిగింది. తదుపరి కాలనీ వాసులతో కలిసి పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.

అయ్యప్ప స్వామి మాలధారణలో దౌల్తాబాద్ స్వాములు

దౌల్తాబాద్,నవంబర్25(విజన్ ఆంధ్ర): జ్యోతి స్వరూప సన్నిధానం దౌల్తాబాద్ ఆధ్వర్యంలో ఈరోజు సికింద్రాబాద్ బొల్లారంలోని శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానంలో అయ్యప్ప స్వాముల మాలధారణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తులు గురుస్వాముల సమక్షంలో నియమ నిష్ఠలతో మాలధారణ స్వీకరించి మండల దీక్షకు శ్రీకారం చుట్టారు. స్వామియే శరణం అయ్యప్ప అనే శరణుఘోషలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. దౌల్తాబాద్ ప్రాంతంలో ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టే భక్తుల సంఖ్య పెరుగుతూ ఉండటం విశేషం. భక్తులు భక్తిశ్రద్ధలతో దీక్షను పాటిస్తూ, అయ్యప్ప స్వామి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఈ నందర్భంగా భక్తులు భాన్కర్ గౌడ్, మణికంఠ,శ్రీనివాస్,శివ అభి,ప్రభాకర్,సాయి, హరికిషన్,అఖిల్,భాను స్వాములు ఆకాంక్షించారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ప్రోటోకాల్ పాటించాలి

- దళారుల అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకోవాలి



బెల్లంపల్లి నవంబర్ 25 విజన్ ఆంధ్ర : ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత మంజూరులో ప్రభుత్వ ప్రోటోకాల్ పాటించాలని కాసిపేట మండలంలోని పది గ్రామ పంచాయతీల సర్పంచులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ.. గ్రామాల్లో అర్హులైన నిరుపేదల గుర్తింపు ప్రక్రియలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులను భాగస్వాములను చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు దళారులు ఇళ్లు మంజూరు చేయిస్తామని పేదలను నమ్మించి రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.

ప్రభుత్వంతో సంబంధం లేని వ్యక్తుల జోక్యాన్ని అరికట్టి, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సర్పంచులు, అధికారుల సమన్వయంతో పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో దేవాపూర్, గట్రావుపల్లి, సోనాపూర్, రొట్టిపల్లి, మల్కపల్లి, ధర్మారావుపేట, లంబాడీ తండా (డి), కొండాపూర్ (యాప్), కోమటిచేను, లంబాడీ తండా (క) గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మి పిల్లల హాస్పిటల్

- పరకాల ఆధ్వర్యంలో భక్తులకు 5000 వాటర్ బాటిల్ల పంపిణీ..



రేగొండ,నవంబర్ 25 (విజన్ ఆంధ్ర) ఈరోజు శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో శ్రీ లక్ష్మీ పిల్లల హాస్పిటల్ డాక్టర్ రాజేష్ కుమార్-తేజశ్రీ ఆధ్వర్యంలో 5000 వాటర్ బాటిల్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని ఈరోజు నుండి నవంబర్ 27 తారీకు దాకా భక్తులకు వాటర్ బాటిల్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని డాక్టర్ రాజేష్ కుమార్ తెలిపారు. భక్తులందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ వెంకటేశ్వరున్నీ కోరుకున్నట్టు డాక్టర్ రాజేష్ కుమార్ తెలిపారు.

అలాగే ఈ కార్యక్రమంలో సిఐ కరుణాకర్ రావు, రేగొండ ఎస్సై సుధాకర్ కొత్తపల్లి గోరి ఎస్సై త్రిలోక్ నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

జాతరలో భక్తులకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి..

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

అధికారులు అందుబాటులో ఉండాలి..

భూపాలపల్లిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..



రేగొండ,నవంబర్ 25(విజన్ ఆంధ్ర).. రేగొండ మండలం లోని తిరుమలగిరి గ్రామంలోని శ్రీ బుగులోని వేంకటేశ్వరస్వామి జాతర (బుగులోని జాతర బ్రహ్మోత్సవాలు--2026)ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి
ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,
జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
అధికారులను ఆదేశించారు.

నవంబరు 23 నుంచి 27వ తేదీ వరకు ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న జాతరకు రానున్న రోజుల్లో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టిన ఏర్పాట్లను బుధవారం వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలయ పరిసరాలు, భక్తుల రాకపోకల మార్గాలు, పార్కింగ్ స్థలాలు, బస్టాండ్, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు, విద్యుత్ దీపాలంకరణ తదితర ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర,

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరకు భూపాలపల్లి జిల్లాతో పాటు పొరుగు జిల్లాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా ఏర్పాట్లు ఉండాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచడంతో పాటు అత్యవసర వైద్య సేవలు అందించేలా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆలయ పరిసరాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, క్యూ లైన్ల నిర్వహణతో పాటు పగలు, రాత్రి నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. తప్పిపోయిన భక్తులు, చిన్నారులు, వృద్ధులకు సహాయం అందించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో వరంగల్, హన్మకొండ, పరకాల భూపాలపల్లి తదితర డిపోల నుంచి భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడపాలని సూచించారు. బస్టాండ్ వద్ద తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు బస్సుల రాకపోకల సమయాలను తెలిపే సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆలయ ప్రాంగణం, బస్టాండ్, పార్కింగ్ ప్రాంతాల్లో నిరంతర తాగునీటి సరఫరా కల్పించాలని, తాత్కాలిక మరుగుదొడ్లు, స్నానపు వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. పారిశుధ్య సిబ్బందిని నిరంతరం అందుబాటులో ఉంచి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, దుమ్ము నివారణకు ట్యాంకర్ల ద్వారా నీటిని చల్లాలని ఆదేశించారు. జాతర జరిగే ఐదు రోజుల పాటు 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, 108 అంబులెన్సులు, వైద్యులు, వైద్య సిబ్బంది, అవసరమైన మందులతో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. భక్తుల రద్దీ నేపథ్యంలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలని, అగ్నిప్రమాదాల నివారణకు మినీ ఫైర్ బ్రిగేడ్‌ను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

జాతర సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట్ల విద్యుత్ స్తంభాలు, హైమాస్ట్ లైట్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, ఆలయ పరిసరాల్లో ప్రత్యేక దీపాలంకరణ చేపట్టాలని సూచించారు. తిరుమలగిరి, పాండవుల గుట్ట నుంచి ఆలయానికి వెళ్లే మార్గాల్లో రహదారి మరమ్మతులు పూర్తి చేయాలని, ముళ్లపొదలు తొలగించి కొండ మార్గాల్లో భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తుల విశ్రాంతి కోసం షెడ్లు, ప్రసాద పంపిణీ కేంద్రాలు, సమాచార కేంద్రాలు, అవసరమైన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. జాతర ఏర్పాట్లను భూపాలపల్లి ఆర్డీవో, రేగొండ తహశీల్దార్, ఎంపీడీవో నిరంతరం పర్యవేక్షించాలని, అన్ని పనులను సకాలంలో పూర్తి చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. భక్తులు అధికారులకు సహకరించి శ్రీ బుగులోని వేంకటేశ్వరస్వామి జాతర బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో విజయవంతం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో విద్యుత్తు శాఖ ఎస్ ఈ సదానందం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, పీఆర్
ఈఈ విద్యాసాగర్, ఆర్డిఓ హరికృష్ణ, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, దేవాలయ ఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి వుషూలో ఇందూరు పేరు నిలబెట్టాలి

– అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ...

నిజామాబాద్ నవంబర్25:(విజన్ ఆంధ్ర)రాష్ట్రస్థాయి వూషూ క్రీడలో రాణించిన క్రీడాకారులు జాతీయస్థాయిలో పథకాలు గెలుపొంది ఇందూరు పేరును నిలబెట్టాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం క్రీడాకారులు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇందూరులో క్రీడాకారులకు సరైన సౌకర్యాలు లేకున్నా జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన వారు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. ప్రధానంగా క్రీడా మైదానాల కోసం తాను అనేకసార్లు ప్రభుత్వానికి వినతులు అందించాలన్నారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడాంశంలో శిక్షణ పొందాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియా, అస్మిత క్రీడలను నిర్వహిస్తూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. క్రీడా కోటాలో అనేక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని పేర్కొన్నారు.

అనంతరం రాష్ట్రస్థాయి అండర్ 14 బాలుర విభాగంలో బంగారు పతకం సాధించిన శ్రీకర్, షేక్ మోవియా, కాంస్య పతకం సాధించిన షేక్ షకిఫ్, అనిరుద్, రజత పతకాలు సాధించిన అమోఘ్, సంకల్ప్, సాయి కీర్తన్, వర్షిత్ లను సన్మానించారు. కార్యక్రమంలో కోచ్ లు అబ్దుల్ ఒమర్, ఎండి ఇర్షాద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



మందమర్రి, నవంబర్ 25 (విజన్ ఆంధ్ర) : ఇటీవల జరుగుతున్న సైబర్ క్రైమ్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఏజియం (ఫైనాన్స్& ఎకౌంట్స్) ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్ తెలిపారు. బుధవారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డివై మేనేజర్ రవి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సైబర్ క్రైమ్ కొత్త తరహా మోసాల గురించి క్లుప్తంగా వివరించారు. డీజీఎం వర్సనల్ అశోక్,డీజీఎం నర్సే దేశాయ్,శ్రీనివాస్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఉద్యోగంతోనే సమాజంలో గౌరవం..

ఒక్కసారి ఉద్యోగం పోతే ఆర్థిక ఇబ్బందులు తప్పవు

--- ఐకే గ్రూప్ గైర్హాజరు ఉద్యోగుల కౌన్సెలింగ్‌లో జీఎం మునిగంటి శ్రీనివాస్ హితవు



స్పూర్(మంచిర్యాల), నవంబర్ 25(విజన్ ఆంధ్ర): సింగరేణి ఉద్యోగం అంటేనే సమాజంలో ఒక ప్రత్యేక గుర్తింపు, గౌరవం ఉంటాయని, ఒక్కసారి ఉద్యోగం కోల్పోతే కార్మికులతో పాటు వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని జీఎం మునిగంటి శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం ఐకే 1ఏ మరియు ఐకే ఓసీ గని ప్రాంగణంలో గైర్హాజరు ఉద్యోగుల కోసం నిర్వహించిన కౌన్సెలింగ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... ఉద్యోగులకు ఉచిత విద్యుత్, ఉచిత విద్య, ఉచిత వైద్యం, క్వార్టర్స్ వంటి సకల సదుపాయాలు కల్పిస్తున్న ఏకైక సంస్థ సింగరేణి అని పేర్కొన్నారు. ఇన్ని సౌకర్యాలు పొందుతూ సమాజంలో గౌరవంగా జీవించాలంటే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఉద్యోగాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి అక్టోబర్ 31 వరకు కనీసం 100 మస్టర్లు కూడా పూర్తి చేయని 89 మంది ఉద్యోగులకు ఈ కౌన్సెలింగ్ ఏర్పాటు చేయగా, కేవలం 23 మంది మాత్రమే హాజరయ్యారు. హాజరైన ప్రతి ఉద్యోగితో జీఎం స్వయంగా మాట్లాడి, వారు విధులకు సక్రమంగా హాజరు కాకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కంపెనీ వ్యాప్తంగా దాదాపు 30 శాతానికి పైగా ఉద్యోగులు విధులకు సరిగ్గా హాజరు కాకపోవడం సంస్థకు, తోటి కార్మికులకు తలకు మించిన భారంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గైర్హాజరు ఉద్యోగుల తొలగింపు ఫైల్‌పై సంతకం పెట్టాలంటే నా మనసు అంగీకరించదు. మళ్లీ ఏమైనా అవకాశం ఇవ్వొచ్చా అని ఫైల్ మొత్తాన్ని ఒకటికి పదిసార్లు పరిశీలిస్తాను. కానీ, మీలో మాత్రం ఉద్యోగం కాపాడుకోవాలన్న భయం ఒక్క శాతం కూడా కనిపించడం లేదు అని జీఎం ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చిన్న కారణాలను సాకుగా చూపి బంగారం లాంటి ఉద్యోగాన్ని పోగొట్టుకోవద్దని, భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి ఉద్యోగం పొందడం అసాధ్యమని గుర్తుంచుకుని ఇప్పటికైనా విధులకు సక్రమంగా హాజరు కావాలని దిశానిర్దేశం చేశారు. ?ఈ కార్యక్రమంలో ఐకే గ్రూప్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.వి. రెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ నాగన్న, డీవైపీఎం ఎం. రాజేష్, సంక్షేమ అధికారి రామాచారి, పిట్ సెక్రటరీ అగ్గు శ్రీకాంత్ మరియు గైర్హాజరు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్న శ్రీ చైతన్య ఆటో యూనియన్!

కొంగరి రమేష్ కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

మల్లంపల్లి: (విజన్ ఆంధ్ర) నవంబర్ 25 : ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని నిరూపిస్తూ శ్రీ చైతన్య ఆటో యూనియన్ మల్లంపల్లి సభ్యులు ఆదర్శంగా నిలిచారు. యూనియన్ ఉపాధ్యక్షులు కొంగరి రమేష్ గారి చిన్నమ్మ అకాల మరణంతో విషాదంలో ఉన్న కుటుంబాన్ని యూనియన్ సభ్యులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి కష్టకాలంలో అండగా నిలవాలనే మానవతా దృక్పథంతో శ్రీ చైతన్య ఆటో యూనియన్ సభ్యుల తరఫున 50 కిలోల బియ్యం బ్యాగులను అందజేశారు. ఈ సహాయం ద్వారా కుటుంబానికి తమ సంఘీభావాన్ని తెలియజేస్తూ, యూనియన్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, యూనియన్ అంటే కేవలం వృత్తిపరమైన సంబంధం మాత్రమే కాదని, ఒక కుటుంబంలా సుఖదుఃఖాల్లో పరస్పరం తోడుగా నిలవడమే నిజమైన ఐక్యత అని పేర్కొన్నారు. ఆపద సమయంలో మాటలతో కాకుండా చేతల్లో సహాయం చేయడం సమాజం పట్ల మనకున్న బాధ్యతను తెలియజేస్తుందని అన్నారు. సభ్యుల కుటుంబాల్లో ఎలాంటి ఆపద ఎదురైనా అండగా నిలవడం తమ యూనియన్ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. సుఖదుఃఖాల్లో తోడుగా నిలిచే ఐక్యతే తమ యూనియన్ బలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం శ్రీ చైతన్య ఆటో యూనియన్ అధ్యక్షులు భాష బోయిన సురేష్ గారి ఆధ్వర్యంలో జరిగింది. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని యూనియన్ సభ్యులు ప్రార్థించారు.

కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి..

-..ఎమ్మెల్యే సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

రేగొండ, నవంబర్ 25 (విజన్ ఆంధ్ర) : రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.

బుధవారం ఆలయ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వివిధ నిర్మాణాల పురోగతిని ఆర్ అండ్ బి, పీఆర్, మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్తు, దేవాదాయశాఖ అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా పనుల వారీగా పురోగతి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం నిర్మాణం పూర్తయిందని, డార్మెటరీ భవనం, షాపింగ్ కాంప్లెక్స్ మొదటి స్లాబ్ పనులు పూర్తయ్యాయని అధికారులు వివరించారు. కోనేరు, కాంపౌండ్ వాల్, టాయిలెట్ బ్లాక్‌లు, డ్రెస్సింగ్ రూమ్‌లు, మహామండపం మిగిలిన పనులు, సింహద్వారం నిర్మాణ పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. ఫంక్షన్ హాల్‌తో పాటు సంబంధిత అభివృద్ధి పనులన్నింటినీ డిసెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే, కలెక్టర్ ఆదేశించారు. స్టోన్ క్లాడింగ్ తదితర మిగిలిన పనులను జనవరి 10వ తేదీలోగా పూర్తి చేయాలని గడువు విధించారు. నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనుల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఆలయ నిర్మాణ పనుల్లో నాణ్యత, నిర్దేశిత పరిమాణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అనవసరమైన వర్క్ డీవియేషన్లు, మార్పులు, చేర్పులకు అవకాశం ఇవ్వకూడదని ఆదేశించారు. అవసరమైన అనుమతులు, బిల్లుల రికార్డింగ్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.

నిర్మాణ పనుల్లో జాప్యం నివారించేందుకు అవసరమైన మేరకు కార్మికుల సంఖ్యను పెంచాలని, ఇసుక, మొరం, కంకర తదితర నిర్మాణ సామగ్రికి ఎలాంటి కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేస్తూ రోజువారీ పనుల పురోగతిని పర్యవేక్షించాలని తెలిపారు.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చేపట్టిన ఆలయ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సమావేశంలో విద్యుత్తు శాఖ ఎస్ ఈ సదానందం, ఆర్ అండ్ బి ఎస్ ఈ రమేష్, పీఆర్ ఈఈ విద్యాసాగర్, ఆర్డిఓ హరికృష్ణ, మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యూ ఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

'అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనే'

మందమర్రి, నవంబర్ 25 (విజన్ ఆంధ్ర) : రెండేళ్లలో మందమర్రి పట్టణంలోని ప్రతి కాలనీలో సి.సి రోడ్లు,డ్రైనేజీ సౌకర్యాలు కల్పిస్తామని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు,భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి 1 కోటి 93 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ సి.సి రోడ్ల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు,అధికారులతో కలిసి ప్రారంభోత్సవం,శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మందమర్రి మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో 58 లక్షల రూపాయలతో లక్ష్మీ భవానీ కాలనీలో చేపట్టిన అంతర్గత సి.సి రోడ్డును ప్రారంభించి,3వ వార్డులో ఖబ్రస్తాన్ వరకు 76 లక్షల రూపాయలతో అప్రోచ్ సి.సి రోడ్డు,19వ వార్డులో 59 లక్షల రూపాయలతో అంతర్గత సి.సి రోడ్డు,2 వార్డు,22 వార్డులో 52 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని,ప్రజల మధ్యకు వెళ్లినప్పుడే వారి సమస్యలు,అవసరాలు తెలుస్తాయని తెలిపారు. మందమర్రి పట్టణంలోని అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యతనిస్తూ దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అత్యవసరమైన పనులను ముందుగా పూర్తి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. అనంతరం మందమర్రి పట్టణంలో టామ్‌కామ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్మన్ భాష శిక్షణ తరగతులను సందర్శించి శిక్షణ పొందుతున్న యువతీ యువకులతో మాట్లాడారు. 6 నెలలుగా శిక్షణ కొనసాగిస్తున్న అభ్యర్థులను అభినందించారు. ప్రస్తుతం బి-1 స్థాయి శిక్షణ పూర్తి చేసుకున్న వారు బి-2 స్థాయిని కూడా విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జర్మన్ భాషలో ప్రావీణ్యం సాధించడంతో పాటు అవసరమైన పరీక్షలలో ఉత్తీర్ణత సాధిస్తే జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2 సంవత్సరాలకు పైగా పని అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యతనిస్తూ ప్లేస్‌మెంట్ ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. జర్మన్ భాషా శిక్షణ పొందిన వారికి టామ్‌కామ్‌లో శిక్షకులుగా అవకాశాలు కల్పించే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలి

తెలంగాణ తల్లి విగ్రహానికి వినతిపత్రం సమర్పించి బీసీ నాయకుల నిరసన

?మంచిర్యాల (క్రైమ్), నవంబర్ 25: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈడబ్ల్యూఎస్ (ఇడబ్ల్యూ) రిజర్వేషన్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆర్థికపరమైన రిజర్వేషన్లు చెల్లవని 1992లో ఇంద్ర సహాని కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ, కేంద్రం 2019లో 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏ ఉద్యమం లేకుండానే అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించిందని విమర్శించారు. ఇది ఓబీసీలకు తీవ్ర అన్యాయం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ?గత 40 ఏళ్లుగా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల కోసం బీసీలు ఉద్యమాలు చేస్తున్నా పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం, బీసీల వాటా అడిగితే మాత్రం సుప్రీంకోర్టు 50 శాతం పరిమితిని బూచిగా చూపిస్తూ వివక్ష



చూపుతోందని మండిపడ్డారు. అగ్రకులాలకు కల్పించినట్లే బీసీలకు కూడా రాజ్యాంగ సవరణ చేసి రిజర్వేషన్లు అమలు చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది కర్రె లచ్చన్న, శాఖపురి భీమ్సేన్, జిల్లా కార్యదర్శి పెద్దల చంద్రకాంత్, ఎండీ లతీఫ్, దేవసాని నాగరాజు, అంకం సతీష్, పిట్టల దశరథం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

- నలుగురు అరెస్ట్..

-రూ.8,930 నగదు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం

బెల్లంపల్లి నవంబర్ 25 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి బస్తీలో అక్రమంగా పేకాట ఆడుతున్న స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం రాత్రి ఆకస్మికంగా దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.8,930 నగదు, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

నార్కోటిక్ టీమ్/టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ నేతృత్వంలో ఎస్ఐ దీకొండ రమేష్ సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా దేవసాని సత్యనారాయణ, తుల భరత్‌కుమార్, దాసరి నాగేష్, అనపర్తి రాజలింగును అదుపులోకి తీసుకున్నారు. వీరంతా డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం బెల్లంపల్లి వన్‌టౌన్



పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. పట్టణంలో అక్రమ జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

బెల్లంపల్లి అభివృద్ధికి 16 అంశాలపై ఆమోదముద్ర!

- రెండు ఇందిరమ్మ క్యాంటీన్లు.. రెండు పెట్రోల్ బంకుల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్

- వీధి దీపాలు, తాగునీటి సమస్యల పరిష్కారానికి నిధులు..

- కల్వర్టు నిర్మాణానికి లక్ష

బెల్లంపల్లి, నవంబర్ 25 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బుధవారం చైర్‌పర్సన్ దావా స్వాతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎజెండాలోని 16 అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ముఖ్యంగా పట్టణంలో రెండు ఇందిరమ్మ క్యాంటీన్లు, మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో రెండు పెట్రోల్ బంకుల ఏర్పాటుకు పరిపాలనా అనుమతులు మంజూరు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. పేదలు, రోజువారీ కూలీలు, సామాన్య ప్రజలకు తక్కువ ధరకు నాణ్యమైన భోజనం అందించేందుకు మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఒకటి, ఎంఆర్ఓ కార్యాలయం సమీపంలో మరొకటి చొప్పున రెండు ఇందిరమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పట్టణ పేదరిక నిర్మూలన, మహిళా స్వయం సహాయక



సంఘాల ఆర్థిక స్వావలంబనలో భాగంగా రెండు పెట్రోల్ బంకుల ఏర్పాటుకు సంబంధిత శాఖల నుంచి అనుమతులు పొందేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. పట్టణంలోని 1 నుంచి 34 వార్డుల పరిధిలో వీధి దీపాల ఏర్పాటు, పాత దీపాల స్థానంలో కొత్తవి కొనుగోలు చేసేందుకు రూ. 2 లక్షలు కేటాయించారు. 17వ వార్డు రవీంద్రనగర్‌లో రోడ్డుకు అడ్డుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించేందుకు రూ. 62,345 ఖర్చుకు ఆమోదం తెలిపారు. వివిధ వార్డుల్లో తాగునీటి సరఫరా, లీకేజీల మరమ్మతులు, పంపుసెట్ల నిర్వహణకు అయిన రూ. 1,49,140 బిల్లుతో పాటు వీధి దీపాల వైరింగ్, విద్యుత్ మరమ్మతులకు అయిన రూ. 1,04,170 ఖర్చును ఆమోదించారు. 13వ వార్డు కాట్లెక్స్ ప్రాంతంలో ప్రధాన మంచినీటి పైపులైన్ మార్పు, మరమ్మతులకు రూ. లక్షను 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వెచ్చించనున్నారు. వివిధ ప్రాంతాల్లో దెబ్బతిన్న డీఐ పైపులైన్‌ల వెల్డింగ్ పనులకు రూ. 23,900 చెల్లింపునకు ఆమోదం లభించింది. మున్సిపల్ కార్యాలయ స్టేషనరీ కొనుగోలుకు రూ. 60 వేలు, కంప్యూటర్ మరమ్మతులు, ప్రింటర్ క్యాట్రిడ్జ్ రీఫిల్లింగ్‌కు రూ. 30 వేలు కేటాయించారు. గతంలో విధులు నిర్వహించిన కమిషనర్ సంపత్‌రెడ్డి కాలంలో అద్దె వాహనానికి సంబంధించిన రూ. 33 వేల బిల్లు చెల్లింపునకు ఆమోదం తెలిపారు. చేయూత పెన్షన్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమానికి అయిన రూ. 32,850, వినాయక నిమజ్జనం సందర్భంగా గజ ఈతగాళ్ల సేవలకు రూ. 26 వేల చెల్లింపులకు అనుమతించారు. వివిధ అభివృద్ధి పనులకు పత్రికల్లో టెండర్ ప్రకటనలు జారీ చేసినందుకు అయిన రూ. 2,42,664 ఖర్చుకు ఆమోదం తెలిపారు. 33, 34వ వార్డుల్లో కల్వర్టు నిర్మాణానికి రూ. లక్ష కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

ఈ సమావేశంలో వైస్ చైర్మన్ సత్యనారాయణ, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, డీఈ సుమతి, ఏఈ నిఖిల్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మునిసిపల్ కార్యాలయానికి లిఫ్టు సౌకర్యం కల్పించాలి

బిజెపి కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జి కవ్వ వేణుగోపాల్ రెడ్డి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 25 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో లిఫ్టు సౌకర్యం కల్పించాలని బిజెపి కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జి కవ్వ వేణుగోపాల్ రెడ్డి స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే వృద్ధులు,వికలాంగులు కాళ్లు కీళ్ల నొప్పులు కలవారు వివిధ రకాల ఇబ్బందులు అంగవైకల్యం ఉన్నవాళ్లు మహిళలు వృద్ధులు ఎన్నో పనుల మీద కమిషనర్ మరియు కార్యాలయంలో పని ఉండి వస్తే చాలా ఇబ్బందులు గురి కావడం జరుగుతుందన్నారు.

గతంలో మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదని,కమిషనర్లు మారుతున్నారు కాని లిఫ్ట్ సౌకర్యం మాత్రం కల్పించడం లేదన్నారు. మున్సిపల్ కార్యాలయంలోని సిబ్బందిని డిప్యూటేషన్ పై పంపడంతో కార్యాలయంలో పనులు సకాలంలో కావడం లేదని పట్టణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా స్థానిక మంత్రి స్పందించి మున్సిపల్ కార్యాలయంలో లిఫ్ట్ సౌకర్యం కల్పించాలని కోరారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు

దౌల్తాబాద్,నవంబర్ 25 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రానికి చెందిన జయచంద్ర హేమలత దంపతుల కుమార్తె వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు పలువురు రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అల్లి శేఖర్ రెడ్డి, మాచిన్‌పల్లి సర్పంచ్ బొక్కల నాగరాజు, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి, బీజేపీ నాయకులు కుర్మ గణేష్, తుమ్మల గణేష్, సీనియర్ జర్నలిస్టులు బ్యాగరీ శంభులింగం, లింగాల రాజిరెడ్డి, ముద్రకోళ్ల యాదగిరి తదితరులు వధూవరులను ఆశీర్వదించారు.

సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు

- అపరిచితులకు ఓటీపిలను చెప్పకూడదు - ఎస్ఐ పోచయ్య

మెదక్ /రేగోడు నవంబర్ 25(విజన్ ఆంధ్ర):మెదక్ జిల్లా ఎస్పీ డి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రేగోడులో ప్రజలకు సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు ఎస్ఐ పోచయ్య నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎస్ఐ పోచయ్య మాట్లాడుతూ మండల ప్రజలు గుర్తుతెలియని వ్యక్తులకు నమ్మి తమ వ్యక్తిగత సమాచారాన్ని ఇచ్చి మోసపోకుండా ఉండాలని అన్నారు. మీరు కష్టపడి జమ చేసుకున్న డబ్బులను గుర్తుతెలియని వ్యక్తులకు నమ్మి బ్యాంకు సంబందించిన మొబైల్ ఓటిపి లను ఇతరులకు చెప్పి మోసపోకుండా రైతులు కష్టపడి పండించిన ధాన్యం అమ్మకాలు జరుగుతున్నందున సందర్భంగా మీ డబ్బులు బ్యాంకులో జమ అవుతున్న సందర్భంలో రైతులకు ప్రజలకు అవగాహన కల్పించినట్టు రేగోడు ఎస్సై పోచయ్య తెలిపారు.



గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రూ.46 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి నవంబర్ 25 విజన్ ఆంధ్ర: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. కన్నెపల్లి మండలం టేకులపల్లి గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని అదనపు కలెక్టర్ పి. చంద్రయ్యతో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం కన్నెపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ. 26 లక్షలతో నిర్మించిన నూతన భోజనశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన వసతి, భోజన సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

అనంతరం మండలంలోని రైతు వేదికల్లో నిర్వహించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయిన అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల బీమా పరిహారం అందించి ఆర్థిక భరోసా కల్పించడమే పథకం లక్ష్యమని



వివరించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ సృజన నర్సింగరావు, మండల అధికారులు, సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అదానీ సిమెంట్ కార్మికుల ఉద్యోగ భద్రతకు కీలక ముందడుగు

యాజమాన్యంతో చర్చలు సఫలం..

ఒప్పంద అంశాలపై ప్రతినిధుల సంతకాలు

బెల్లంపల్లి నవంబర్ 25 విజన్ ఆంధ్ర అదానీ సిమెంట్ కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రతకు సంబంధించి యాజమాన్యంతో జరిగిన చర్చలు సానుకూలంగా ముగిశాయని ఓరియంట్ సిమెంట్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్ రావు తెలిపారు. నవంబర్ 24న యాజమాన్య ప్రతినిధులతో జరిగిన సమావేశంలో కార్మికుల సమస్యలు, భవిష్యత్తు, ఉద్యోగ భద్రత తదితర అంశాలపై చర్చించినట్లు పేర్కొన్నారు.

ముఖ్యంగా సన్ ఎంప్లాయ్‌మెంట్ కల్పనతోపాటు పర్మనెంట్, లోడింగ్ కార్మికుల ఉద్యోగ భద్రతకు సంబంధించిన అంశాలపై యాజమాన్యం సానుకూలంగా స్పందించి అంగీకారం తెలిపినట్లు వెల్లడించారు. చర్చల్లో కుదిరిన అంశాలకు సంబంధించి మినిట్స్ ఆఫ్ ది మీటింగ్ రూపొందించి, యాజమాన్య ప్రతినిధులు, యూనియన్ నాయకులు, లోడింగ్ కార్మిక ప్రతినిధులు పరస్పర అంగీకారంతో సంతకాలు చేసినట్లు తెలిపారు.

ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బి. మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఎం. శంకర్, కె. సతీష్ రెడ్డి, ఉపాధ్యక్షులు



ఆర్. కిష్టయ్య, అనిల్ రెడ్డి, అన్నం కుమార్, మురళీ మోహన్, కనకరాజు, కోశాధికారి పిట్ట ప్రకాష్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు. లోడింగ్ కార్మిక ప్రతినిధులు పి. రవీందర్, ఎం. అరుణ్, కె. శ్రీనివాస్, కొత్తపల్లి సురేష్, గసకంటి మల్లేష్, పి. రాజు, చి. రమేష్, టి. తిరుపతి, పి. సంపత్, జి. రాజేందర్, సాయి కృష్ణ తదితరులు చర్చల్లో పాల్గొన్నారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం యూనియన్ నాయకత్వం చేసిన కృషికి కార్మికులు అభినందనలు తెలిపారు. ఈ పరిణామం కార్మికుల ఐక్యతకు, సంఘటిత పోరాటానికి నిదర్శనమని పేర్కొన్నారు.

నకిలీ డెత్ సర్టిఫికెట్లపై న్యాయ విచారణ జరిపించాలి

- బాధ్యులైన నాయకులను శిక్షించాలి..

- లేకుంటే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం:

- జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్

బెల్లంపల్లి నవంబర్ 25 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలంలోని భూదకుర్ద్, పెరకపల్లి గ్రామాల్లో వెలుగుచూసిన నకిలీ డెత్ సర్టిఫికెట్ల వ్యవహారంపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ డిమాండ్ చేశారు. భూదకుర్ద్ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజెల్లి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఇతర జిల్లాలకు చెందిన వారికి బెల్లంపల్లి మండలంలో డెత్ సర్టిఫికెట్లు జారీ చేయడం వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వ్యవహారంలో అసలు బాధ్యులను కాపాడేందుకు కింది స్థాయి ఉద్యోగులను బలిచేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే నియోజకవర్గానికి దూరంగా ఉంటూ హైదరాబాద్‌కే పరిమితమయ్యారని, నియోజకవర్గాన్ని అనుచరులకు వదిలేశారని విమర్శించారు. ప్రభుత్వ రికార్డుల విశ్వసనీయతను



దెబ్బతీసే ఇలాంటి అక్రమాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు. బాధ్యులైన నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దుర్గం అశోక్, జిల్లా కార్యదర్శులు రాచర్ల సంతోష్ కుమార్, సంజీవరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నగునూరి సుధీర్ గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఏతం శివకృష్ణ, వార్డు సభ్యుడు చంద్రగిరి సంపత్, మండల ప్రధాన కార్యదర్శులు నగేశ్, సాయిరాం, మాజీ మండల అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్, నాయకులు దుర్గా చరణ్, సతీశ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ



మహబూబ్‌నగర్ : మహబూబ్ నగర్ – రంగారెడ్డి – హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బుధవారం జిల్లా ఎన్నికల అధికారులు ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ చేశారు.

ఈ ముసాయిదా ఓటరు జాబితాలపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లను నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు స్వీకరించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారీ పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ ఓటు హక్కును ఫారం 18 ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు.

అందిన అభ్యంతరాలు, క్లెయిమ్‌లను డిసెంబర్ 25లోగా పరిష్కరించి, అనుబంధ ఓటరు జాబితాలను తయారు చేసి ముద్రించనున్నారు. అనంతరం డిసెంబర్ 30, 2026న తుది ఓటరు జాబితాలను ప్రచురించనున్నారు. ఓటరు జాబితా తయారీ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు సంబంధిత ఎన్నికల అధికారులు చర్యలు చేపట్టనున్నారు.

ఏడుపాయల్లో ఘనంగా ఆకాశ కార్తీక దీపోత్సవం



మెదక్, నవంబర్ 25:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన శ్రీ ఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలో కార్తీక మాసం సందర్భంగా బుధవారం రాత్రి ఆకాశ దీపోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో పాండురంగ స్వామి అలంకరణలో దీపోత్సవం అలంకరణ నిర్వహించి వేడుకలను ఆలయ పూజారులు పార్థివశర్మ, శంకర్ శర్మలతో కలిసి ప్రారంభించారు.

మంజీరానదీ తీరాన వెలిసిన అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన ఈదీపోత్సవ వేడుకలకు తిలకించడానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనితో ఆలయ ప్రాంగణమంతా దేదీప్యమానంగా మెరిసిపోయింది.మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో మట్టి ప్రమిదలను వెలిగించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, భక్తులు దుర్గా నామ స్మరణతో""జై దుర్గా మాతకు జై"అంటూ ఉస్తావంలో పాల్గొన్నారు.

ఆలయ గోపురం వద్ద ప్రత్యేక ధ్వజస్తంభానికి అర్చకులు ఆకాశ దీపాన్ని శాస్త్రోక్తంగా వెలిగించి పైకి ఎగురవేశారు. లోకకల్యాణం,ప్రజల సుఖశాంతుల కోసం ఈ దీపాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆకాశంలో ఎగసిన ఈదీప కాంతులను చూసి భక్తులు భక్తిభావంతో పరవశించి పోయారు. ఈవిరాజిల్లుతోంది. కార్తీక కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్,ప్రతాప్ రెడ్డి,పల్లె సాయిబాబా, మధుసూదన్ రెడ్డి,దీపక్ రెడ్డి,నరేష్,మహేష్, రమేష్,యాదగిరి,ఆలయ అర్చకులు,ఆయా ప్రాంతాల్లో నుండి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

-ఏడీఈ శ్రీనివాస్‌ను కోరిన మద్దెల స్వామి



దౌల్తాబాద్,నవంబర్ 25(విజన్ ఆంధ్ర): తుక్కాపూర్ ఏడీఈ శ్రీనివాస్‌ను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా దౌల్తాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, విద్యుత్ లైన్లు, ఇతర సమస్యలపై ఏడీఈతో చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు.

ఈ సందర్భంగా ఏడీఈ శ్రీనివాస్‌తో మండలంలోని విద్యుత్ అవసరాలు, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాచిన్‌పల్లి సర్పంచ్ బొక్కల నాగరాజు, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి, సీనియర్ జర్నలిస్టు బ్యాగరి శంభులింగం తదితరులు పాల్గొన్నారు.

జోగిపేటలో ఎస్సీ బాలికల హాస్టల్ లో భోజనం వికటించి

విద్యార్థినిలకు తీవ్ర అస్వస్థత

- నలుగురు విద్యార్థినులకు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతలిలి

- హాస్టల్ లో పురుగుల అన్నం పెడుతున్నారంటూ విద్యార్థినుల ఆవేదన



అందోల్, నవంబర్ 25 (విజన్ ఆంధ్రప్రతినిధి)సంగారెడ్డి జిల్లాలో దారుణం జరిగింది. సాక్షాత్తూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఇలాకాలోనే విద్యార్థినులకు రక్షణ కరువైంది. సంగారెడ్డి జిల్లా జోగిపేటలో బుధవారం ఎస్సీ బాలికల వసతి గృహంలో పురుగుల అన్నం తిని పలువురు విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. భోజనం వికటించి విద్యార్థినిలకు తీవ్ర అస్వస్థత కారణంగా వాంతులు, కడుపునొప్పితో విలవిలలాడుతూ ఆసుపత్రి పాలయ్యారు. ఇంత జరుగుతున్నా హాస్టల్ నిర్వాహకులు మాత్రం నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారని విద్యార్థినులు కన్నీటిపర్యంతమవుతున్నారు.

సంగారెడ్డి జిల్లా జోగిపేటలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. హాస్టల్‌లో పెట్టిన పురుగుల అన్నం తిన్న విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఉదయం భోజనం చేసిన తర్వాత జోగిపేట జూనియర్ కళాశాలకు వెళ్లిన విద్యార్థినులకు ఒక్కసారిగా కడుపునొప్పి,విపరీతంగా వాంతులు మొదలయ్యాయి. అస్వస్థతకు గురైన బైపీసీ సెకండియర్ విద్యార్థిని శాశ్విత, బీఈసీ విద్యార్థిని స్వప్న, అలాగే సీఈసీ ఫస్టియర్ విద్యార్థినులు నవీన, దీపిక, శైలజ, జ్ఞానేశ్వరి, గాయత్రిలను హుటాహుటిన జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రి సూపరింటెండెంట్ సౌజన్య ఆధ్వర్యంలో వైద్య బృందం వారికి చికిత్స అందిస్తోంది. విషయం తెలుసుకున్న ఆర్డీఓ శ్రీనివాస్, ఎమ్మార్వో మధుకర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ తిరుపతి,ఎస్సై గిరి శ్రీకాంత్ ఆసుపత్రికి చేరుకుని విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అధికారులను చూడగానే బాధిత విద్యార్థినులు కంటతడి పెట్టారు. గత కొన్ని రోజులుగా హాస్టల్‌లో పురుగుల అన్నమే పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నంలో పురుగులు వస్తున్నాయి, కడుపునొప్పి వస్తోందని వార్డెన్ సబిత, వంటమనిషి అనురాధ దృష్టికి తీసుకెళ్తే... "ఇలానే ఉంటుంది,ఎలా వండితే అలానే సర్దుకుని తినాలి. లేదంటే హాస్టల్ నుండి వెళ్ళిపోవాలి" అంటూ బెదిరిస్తున్నారని విద్యార్థినులు భయపడుతూ అధికారుల ముందు తమ గోడు వెళ్లబోసుకున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే విద్యార్థినుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా పట్టించుకునే నాథుడే లేడని తల్లిదండ్రులు,విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి హాస్టల్‌పై తనిఖీలు నిర్వహించాలని,నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేస్తున్నారు.



ఘనంగా..AMR కంపెనీ

9వ వార్షికోత్సవ వేడుకలు

- క్రీడల్లో విజేతలకు బహుమతుల ప్రదానం.. ఉద్యోగులకు సేఫ్టీ, క్రమశిక్షణపై సూచనలు

మల్హర్, నవంబర్ 25 (విజన్ఆంధ్ర): AMR కంపెనీ ఆవరణంలో బుధవారం కంపెనీ 9వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఖూచీ మూర్తి మాట్లాడుతూ కంపెనీలో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి, కార్మికుడు పని ప్రదేశంలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

అనంతరం ప్రభాకర్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేఫ్టీకి ప్రాధాన్యత ఇస్తూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. ఉద్యోగులందరూ భద్రతా నియమాలు పాటిస్తూ కంపెనీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఖూచీ మూర్తి, సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, ఎ= ణవీ రమేష్ బాబు, కంపెనీ అధికారులు, అధిక సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

అప్పుల ఊబిలో సామాన్య ప్రజలు..

పెద్ద శంకరంపేట్, నవంబర్ 25:విజన్ ఆంధ్ర: రోజురోజుకూ పెరుగుతున్న అప్పుల భారం!

నేటి సమాజంలో సామాన్య ప్రజల జీవితం రోజురోజుకూ భారంగా మారుతోంది. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతుంటే, మరోవైపు కుటుంబ ఆదాయం మాత్రం పెరగడం లేదు. వచ్చిన జీతం ఇంటి అద్దె, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, కరెంటు బిల్లులు, నిత్యావసర సరుకులకే సరిపోని పరిస్థితి నెలకొంది. దీంతో నెలవారీ ఖర్చుల కోసం చాలామంది అప్పులపై ఆధారపడాల్సి వస్తోంది.

అప్పు చేయడం తప్పనిసరి పరిస్థితిగా మారింది!

ఒకప్పుడు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే అప్పు చేసేవారు. కానీ ప్రస్తుతం నెలవారీ ఖర్చులు తీర్చుకోవడానికి కూడా అప్పులు చేయాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. బ్యాంకు రుణాలు, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు, అధిక వడ్డీకి ఇచ్చే వ్యక్తిగత అప్పులు, ఆన్‌లైన్ రుణ యాప్‌లు సామాన్యుల జీవితాల్లోకి ప్రవేశించాయి. మొదట చిన్న మొత్తంతో ప్రారంభమైన అప్పు, వడ్డీ మీద వడ్డీ పెరిగి పెద్ద భారంగా మారుతోంది.

ముఖ్యంగా చిరు వ్యాపారులు, కూలీలు, రైతులు, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ఆదాయం కంటే ఖర్చులు ఎక్కువ కావడంతో కుటుంబ నిర్వహణ కష్టంగా మారుతోంది.

అప్పుల కోసం ఆత్మగౌరవాన్ని కోల్పోవద్దు!

అప్పులు తీర్చలేక కొందరు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అప్పు ఇచ్చిన వారి ఒత్తిళ్లు, వడ్డీ వ్యాపారుల వేధింపులు కుటుంబ ప్రశాంతతను దెబ్బతీస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రజలు ఆందోళన చెందకుండా సరైన ఆర్థిక ప్రణాళికతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది.

ప్రభుత్వాల బాధ్యత ఏమిటి?

సామాన్య ప్రజల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలను పెంచాలి. పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండే వైద్య, విద్యా సదుపాయాలను మెరుగుపరచాలి.

అప్పుల ఊబిలో సామాన్య ప్రజలు..

బయటపడే దారి ఏది?

పెరుగుతున్న ధరలు..

తరుగుతున్న ఆదాయం..

చిరు వ్యాపారులకు తక్కువ వడ్డీతో రుణాలు అందించాలి. రైతులకు గిట్టుబాటు ధరలు, కూలీలకు స్థిరమైన ఉపాధి కల్పించాలి. అధిక వడ్డీలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసే అక్రమ రుణ వ్యాపారాలపై చర్యలు తీసుకోవాలి.

అప్పుల నుంచి బయటపడేందుకు మార్గాలున్నాయి!

ప్రజలు కూడా తమ ఆదాయం, ఖర్చులపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలి. అనవసర ఖర్చులను తగ్గించుకోవాలి. అధిక వడ్డీ అప్పులను ముందుగా తీర్చే ప్రయత్నం చేయాలి. కొత్త అప్పులతో పాత అప్పులు తీర్చే అలవాటుకు దూరంగా ఉండాలి. అవసరమైతే బ్యాంకులు, ఆర్థిక నిపుణుల సలహాలు తీసుకోవాలి.

సామాన్యుడి జీవితంలో ఆర్థిక భరోసా ఎప్పుడు?

ప్రజలు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా గౌరవంగా జీవించే పరిస్థితులు కల్పించడం ప్రభుత్వాలు, సమాజం బాధ్యత. అభివృద్ధి అంటే కేవలం రహదారులు, భవనాలు, భారీ ప్రాజెక్టులు మాత్రమే కాదు. ప్రతి కుటుంబానికి ఉపాధి, తగిన ఆదాయం, అందుబాటులో విద్య, వైద్యం, ఆర్థిక భద్రత కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.

చివరగా ఒక్క ప్రశ్న..

రోజంతా కష్టపడి పనిచేసే సామాన్యుడికి తన కుటుంబాన్ని పోషించుకోవడానికి కూడా అప్పు చేయాల్సిన పరిస్థితి ఎందుకు రావాలి? అప్పులు లేని ప్రశాంతమైన జీవితం సామాన్యుడికి ఎప్పుడు అందుతుంది?

లికే కనకరాజ్ గౌడ్ పెద్ద శంకరంపేట్‌లి

ఖేలో ఇండియా జాతీయ స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ : ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో డిసెంబర్ 17 నుంచి 22 వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జాతీయ స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లా అధికారులతో కలక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు అవసరమైన క్రీడా వేదిక, క్రీడాకారుల వసతి, రవాణా, భద్రత, ఆహారం, వైద్య సదుపాయాలు, పారిశుధ్యం తదితర ఏర్పాట్లను ముందుగానే ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సూచించారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు, సహాయక సిబ్బంది, అధికారులు, ఇతర ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.

వసతి, రవాణా ఏర్పాట్లు

పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు, సహాయక సిబ్బంది, అధికారులు, ఇతర ప్రతినిధుల సంఖ్యకు అనుగుణంగా హోటళ్లలో వసతి సౌకర్యాలను ఖరారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని వివిధ హోటళ్లను పరిశీలించి, అందుబాటులో ఉన్న గదుల సంఖ్య, వసతి సామర్థ్యం, అదనపు పడకల ఏర్పాటు వంటి వివరాలతో సమగ్ర నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. వసతి ఏర్పాట్లపై తుది నిర్ణయాన్ని త్వరగా తీసుకోవాలని, చివరి నిమిషంలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా సిద్ధం చేసుకోవాలన్నారు.

క్రీడాకారులను వసతి కేంద్రాల నుంచి పోటీలు జరిగే ప్రాంగణానికి తరలించేందుకు అవసరమైన బస్సులను సిద్ధంగా ఉంచాలని ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. అవసరాన్ని బట్టి అదనపు బస్సులను ఏర్పాటు చేసేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. క్రీడాకారుల రాకపోకలకు సంబంధించి సమయపాలనతో కూడిన రవాణా ప్రణాళికను రూపొందించి, పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు.

క్రీడా ప్రాంగణంలో మౌలిక వసతుల కల్పన

కబడ్డీ పోటీలు నిర్వహించే ఇండోర్ స్టేడియంలో చేపట్టాల్సిన మరమ్మతులు, విద్యుత్ సదుపాయాలు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం చేపట్టిన పనులు, మంజూరైన నిధులు, ఇంకా చేపట్టాల్సిన పనులు, వాటి అంచనా వ్యయాలు, పూర్తికి పట్టే సమయంపై స్పష్టమైన వివరాలతో ప్రత్యేక నివేదికలు సమర్పించాలని ఇంజినీరింగ్ శాఖ అధికారులకు సూచించారు.

పోటీల నిర్వహణకు అత్యంత అవసరమైన పనులకే ప్రాధాన్యత ఇవ్వాలని, ఇప్పటికే మంజూరైన పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని, అదనపు నిధులు అవసరమైతే వాటికి సంబంధించిన ప్రతిపాదనలను వాస్తవిక అంచనాలతో సమర్పించాలని పేర్కొన్నారు. స్టేడియంలో చేపట్టే ప్రతి పనిని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, నిర్మాణ సామగ్రి, పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. స్టేడియం పరిసరాల్లో లోతైన పారిశుధ్య పనులు చేపట్టి, క్రీడాకారులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలన్నారు.

వైద్య, భద్రత, పారిశుధ్య ఏర్పాట్లు

క్రీడాకారులకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, అత్యవసర మందులు, నొప్పి నివారణ మందులు, వైద్య పరికరాలు, స్ప్రేలు, జెల్స్ తదితరాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. స్టేడియం వద్ద అవసరమైన సంఖ్యలో వైద్యులు, ఫిజియోథెరపిస్టులు, ఇతర వైద్య సిబ్బందిని నియమించడంతో పాటు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు హాజరవుతున్నందున భద్రతా ఏర్పాట్లకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసు అధికారులను ఆదేశించారు. క్రీడాకారుల వసతి కేంద్రాలు, పోటీలు జరిగే ప్రాంగణం, రవాణా మార్గాల్లో తగిన భద్రత కల్పించాలని సూచించారు.

మహబూబ్‌నగర్ పట్టణం నుంచి ఇండోర్ స్టేడియం వరకు ప్రధాన రహదారులు, పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. రహదారులపై చెత్తాచెదారం, బహిరంగ మురుగునీటి ప్రవాహం లేకుండా చూడాలని, వీధులు, కాలువలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అవసరమైన పారిశుధ్య సిబ్బందిని అదనంగా నియమించి, పనులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

పోటీల నిర్వహణకు అవసరమైన స్వచ్ఛంద సేవకులను గుర్తించి, వారికి ముందస్తు శిక్షణ ఇవ్వాలని, ప్రతి విభాగానికి ఒక అధికారిని ఇన్‌చార్జిగా నియమించి బాధ్యతలు అప్పగించాలని తెలిపారు. వివిధ శాఖల అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను సమన్వయంతో నిర్వర్తిస్తూ, రోజువారీ పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు.

కబడ్డీ పోటీల నిర్వహణకు సంబంధించి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, మహబూబ్‌నగర్ జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, జిల్లా యువజన, క్రీడల అధికారి (డి.వై.ఎస్.ఓ.) శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, మున్సిపల్, పోలీసు, ఇంజినీరింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభయ ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి భక్తుల విరాళాల వెల్లువ

- ఒకే రోజు రూ.3,96,334విరాళాల ప్రకటన.. ఆలయ నిర్మాణానికి భక్తుల విశేష సహకారం

వరంగల్ పర్వతగిరి నవంబర్ విజన్ ఆంధ్ర : పర్వతగిరి మండలంలోని అన్నారం గ్రామంలోని అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి భక్తులు విశేషంగా సహకరిస్తున్నారు. ఆలయ నిర్మాణంలో భాగస్వాములవుతూ పలువురు దాతలు తమ వంతు విరాళాలను అందిస్తున్నారు. మంగళవారం ఒక్కరోజే పలువురు దాతలు రూ. 3,96. 334విరాళాలుగా అందించగా, మరికొందరు విరాళాలు అందించేందుకు ముందుకు వచ్చారు.

వజన పెళ్లి శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులు రూ. 1,00,016 విరాళంగా అందించారు. అలాగే లీలావతి, రాఘవరావు దంపతులు రూ. 50,016, వీరలక్ష్మి (స్వర్గీయ నరసయ్య సేట్) కుటుంబానికి



చెందిన కుమారులు వంశీకృష్ణ, గోపి సేట్‌లు రూ. 50,016 విరాళంగా అందించారు.

వజన పెళ్లి విశాల ప్రభాకర్ రావు గారు ఆలయ పునర్నిర్మాణానికి రూ. 50,116 విరాళంగా అందించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఫోన్ ద్వారా సంప్రదించగా, తప్పకుండా సహకరిస్తానని, విరాళాన్ని అకౌంట్‌కు బదిలీ చేస్తానని సంతోషంగా తెలిపారు.

సముద్రాల స్వర్ణలత, పెద్ద సాంబయ్య దంపతులు రూ. 10,016 విరాళంగా అందించగా, వరంగల్‌కు చెందిన రాఘవేంద్ర కొబ్బరి వ్యాపార సంస్థకు చెందిన రమేష్, శంకర్‌లు రూ. 11,116ను ఫోన్‌పే ద్వారా అందించారు. గ్రానైట్ వర్క్ మిత్రుడు 50 వేల 16 రూపాయలు ఘర్షల రాజు దంపతులు 10016 రంగు జనార్ధన్ విజయ దంపతులు10016 విరాళంగా అందించారు

అలాగే వరంగల్ నగరంలోని ఉత్తం ఫ్యాన్సీ స్టోర్ యజమా నీ ఉత్తం రూ. 5,016 విరాళంగా అందించారు. దుకాణ యజమానులు పెద్ద మనసుతో ఆలయ పునర్నిర్మాణానికి తమ వంతు సహాయాన్ని అందించడం విశేషం.

ఆలయ పునర్నిర్మాణానికి దాతలు అందిస్తున్న సహకారం పట్ల ఆలయ నిర్వాహకులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్వామివారి సేవలో భాగంగా విరాళాలు అందిస్తున్న దాతలకు, వారి కుటుంబ సభ్యులకు అభయ ఆంజనేయ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నారు.

నాచారంలో కార్తీక శోభ

- ఆకాశ దీపారాధనలో పోటెత్తిన భక్తజనం

- భక్తులకు ఉచితంగా దీపాలు పంపిణీ చేసిన దేవస్థానం

- ఈవో బి. రంగాచారి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు

గజ్వేల్ నియోజకవర్గం, 25 నవంబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నాచారం గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కార్తీకమాసం 16వ రోజు (బుధవారం) సందర్భంగా కార్తీకదీపోత్సవం మరియు ఆకాశ దీపారాధన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బి. రంగాచారి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా భక్తులు స్వస్తిక్ ఆకారంలో దీపాలను వెలిగించి స్వామివారిని దర్శించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ దేవస్థానం తరపున ఉచితంగా దీపాలను పంపిణీ చేశారు. ఉప ప్రధానార్చకులు శ్రీమాన్ బి. జగన్నాథచార్యులు పర్యవేక్షణలో అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఆకాశ దీపారాధనను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో దేవస్థానం సహాయకులు సుధాకర్, అర్చక బృందం, ఆలయ సిబ్బందితో పాటు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

గురుకుల హాస్టల్‌లో తీవ్ర కలకలం

- బాత్రూంలో మగ శిశువుకు జన్మనిచ్చిన విద్యార్థిని

మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 25(విజన్ ఆంధ్ర) :

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళ డిగ్రీ గురుకుల కళాశాల హాస్టల్ లో విద్యార్థిని ప్రసవించడం కలకలం రేపింది బుధవారం హాస్టల్ బాత్రూంలో మగ శిశువుకు జన్మనివ్వ గా పుట్టిన వెంటనే శిశువు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. వివరాలలోకి వెళితే మరిపెడ మండలంలోని ఓ తండాకు చెందిన విద్యార్థిని ఈ హాస్టల్లో బి జెడ్ సి ప్రథమ సంవత్సరం చదువుతుంది. అయితే కడుపునొప్పిగా ఉందని చెప్పడంతో సిబ్బంది నొప్పి నివారణ మాత్రలు ఇచ్చినట్టు సమాచారం అనంతరం బాత్రూమ్కి వెళ్లిన ఆమె అక్కడే ప్రసవించడంతో సిబ్బంది ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థి ఆరోగ్య పరిస్థితి నీలకడగా ఉందని వైద్యులు తెలిపారు

విద్యార్థిని సెప్టెంబర్ లో కళాశాలలో చేరిందని వెంటనే దసరా సెలవులు రావడంతో ఇంటికి వెళ్లిందని ప్రిన్సిపాల్ బిందు మాధురి తెలిపారు.పరీక్షలు సమీపించడంతో పలుమార్లు ఫోన్ చేయగా రెండు



రోజుల క్రితమే హాస్టల్ కి తిరిగి వచ్చిందని ఆమె గర్భంతో ఉన్న విషయం తమకు తెలియదని పేర్కొన్నారు అయితే దాదాపు 9 నెలల గర్భంతో ఉన్న విద్యార్థిని విషయాన్ని కళాశాల యాజమాన్యం గుర్తించకపోవడం విస్మయం కలిగిస్తుంది. మరోవైపు విద్యార్థికి అక్టోబర్లో 18 ఏళ్లు పూర్తయినట్లు సమాచారం దీంతో గర్భం దాల్చిన సమయంలో ఆమె వయస్సు ఎంత అన్నది కీలకంగా మారింది. ఈ ఘటనపై పట్టణ సీఐ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. విద్యార్థిని గర్భం దాల్చడానికి దారి తీసిన పరిస్థితులు, బాధ్యుల వివరాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామీణ ప్రజలు బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- ఆర్‌బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్

మహబూబ్‌నగర్ : అన్నసాగర్ గ్రామంలో బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఉన్నతాధికారులు హాజరై గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ ఆర్థిక పథకాలు, డిజిటల్ లావాదేవీలు, సైబర్ మోసాల నివారణపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆర్‌బీఐ హైదరాబాద్ ప్రాంతీయ సంచాలకులు చిన్మయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జన్‌ధన్ యోజనను అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందే ఆర్థిక ప్రయోజనాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయని వివరించారు. జన్‌ధన్ ఖాతాల ద్వారా రూపే డెబిట్ కార్డు సహా పథకం నిబంధనలకు అనుగుణంగా లభించే ఇతర ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బ్యాంకింగ్ సేవలు నిరంతరాయంగా పొందేందుకు ఖాతాదారులు తమ కేవైసీ (నో యువర్ కస్టమర్) వివరాలను తప్పనిసరిగా పూర్తి



చేయాలని, వ్యక్తిగత వివరాలు, చిరునామా, మొబైల్ నంబర్‌లో మార్పులు చోటుచేసుకున్నప్పుడు బ్యాంకుకు తెలియజేయాలని అన్నారు. బ్యాంకుల సూచనల మేరకు రీ-కేవైసీ ప్రక్రియను కూడా పూర్తి చేసి, ఖాతా వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని సూచించారు.

డిజిటల్ బ్యాంకింగ్ సేవల ప్రాధాన్యతను వివరిస్తూ మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, యూపీఐ, భీమ్ వంటి సేవల ద్వారా సులభంగా నగదు బదిలీ చేసుకోవచ్చని తెలిపారు. నెఫ్ట్, ఆర్టీజీఎస్, ఐఎంపీఎస్ వంటి విధానాలను కూడా ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఏటీఎం, రూపే డెబిట్ కార్డులను జాగ్రత్తగా ఉపయోగించాలని చెప్పారు.

అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏటీఎం పిన్, యూపీఐ పిన్, ఓటీపీ వివరాలను ఇతరులతో పంచుకోకూడదని, గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయకూడదని సూచించారు. బ్యాంకు అధికారులమని ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు అడిగినా వెల్లడించకూడదని స్పష్టం చేశారు. యూపీఐ ద్వారా నగదు స్వీకరించడానికి పిన్ నమోదు చేయాల్సిన అవసరం లేదని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించడం, పొదుపు అలవాటును పెంపొందించడం, ప్రభుత్వ ఆర్థిక పథకాల ప్రయోజనాలను అందిపుచ్చుకునేలా చేయడం, డిజిటల్ లావాదేవీలను సురక్షితంగా నిర్వహించేలా ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఐ జనరల్ మేనేజర్ ఎం.జి. సుప్రభాత్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ప్రదీప్ చంద్ర వి, ఎస్‌బీఐ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజేష్ ప్రసాద్, మహబూబ్‌నగర్ ఎస్‌బీఐ ప్రాంతీయ మేనేజర్ పవన్ కుమార్ రెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యారంగ రూపాంతరానికి కీలక ముందడుగు

హైదరాబాద్ నవంబర్ (25) విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణ రెడ్డి ప్రభుత్వ విశ్వ విద్యాలయాల్లో పరిశోధన, ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యామ్నాయ నిధులను సమీకరించే లక్ష్యంతో హయ్యర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (హెరిఫ్)ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. సెక్షన్--8 కింద లాభాపేక్షలేని సంస్థగా ఏర్పాటు చేయనున్న ఈ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు నిధుల సమీకరణలో ప్రత్యేక వేదిక అందుబాటులోకి రానుంది, కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో పాటు పరిశ్రమల సహకారంతో చేపట్టే పరిశోధనలు, సంప్రదింపుల సేవలు, కార్పొరేట్ శిక్షణ, కార్య నిర్వాహక విద్య, పూర్వ విద్యార్థుల విరాళాలు, దాతల సహకారం, సంస్థాగత నిధులు, జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా గ్రాంట్ల ద్వారా విశ్వ విద్యాలయాలు నిధులను సమీకరించుకునేందుకు హెరిఫ్ తోడ్పడనుంది, పేటెంట్ హక్కుల వినియోగం, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, నూతన వ్యాపార సంస్థలు, ఆవిష్కరణల కేంద్రాలు, ప్రయోగశాల పరీక్షలు, ప్రత్యేక మౌలిక సదుపాయాల వినియోగం, నిరంతర విద్యా కార్యక్రమాలు, ప్రభుత్వ శాఖలకు సంప్రదింపుల సేవల ద్వారా కూడా వనరులను సమకూర్చుకునే అవకాశాలను కల్పించనుంది, ఈ సందర్భంగా ప్రొఫెసర్ వి. బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, సమాజానికి జ్ఞానం పరిశ్రమలకు ఆవిష్కరణలు దేశ నిర్మాణానికి విద్య అనేదే హెరిఫ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తెలంగాణలోని ప్రభుత్వ విశ్వ విద్యాలయాలు ప్రపంచస్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు కేంద్రాలుగా ఎదగాలన్నదే తమ సంకల్పమని చెప్పారు. ఈ కృషి తెలంగాణ రైజింగ్-- 2047, వికసిత్ భారత్-- 2047 లక్ష్యాల సాధనకు దోహదపడుతుందని పేర్కొన్నారు, విశ్వ విద్యాలయాల అభివృద్ధిలో కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమలు, దాతలు, పూర్వ విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులపైనే ఆధారపడకుండా ఉన్నత విద్యాసంస్థలు అదనపు వనరులను సమీకరించుకోవాల్సిన అవసరం ఉందని ఛైర్మన్ పేర్కొన్నారు, ముఖ్యంగా కృత్రిమ మేధ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అధునాతన పరిశోధన, ఆవిష్కరణల రంగాల్లో ప్రపంచస్థాయి ప్రమాణాలను అందుకోవాలంటే విశ్వ విద్యాలయాలు పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థలు, పూర్వ విద్యార్థులు, దాతృత్వ సంస్థలతో బలమైన భాగస్వామ్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు, అయితే ప్రత్యామ్నాయ నిధుల సమీకరణ ప్రభుత్వ నిధులకు ప్రత్యామ్నాయం కాదని, వాటికి అదనపు బలంగా నిలవాలన్నదే హెరిఫ్ ఉద్దేశమని స్పష్టం చేశారు, 2024--25 ఆర్థిక సంవత్సరంలో దేశ వ్యాప్తంగా దాదాపు 30 వేల కంపెనీలు రూ.40,794 కోట్ల కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులను ఖర్చు చేయగా, అందులో రూ.13,877 కోట్లు (34 శాతం) విద్యారంగానికి కేటాయించబడ్డాయని ప్రొఫెసర్ వి. బాలకృష్ణ రెడ్డి గారు వివరించారు, తెలంగాణ రూ.1,445.78 కోట్లతో దేశంలో తొమ్మిదో స్థానంలో ఉందని, కర్ణాటక రూ.3,395.43 కోట్లతో మూడో స్థానంలో, తమిళనాడు రూ.2,738.49 కోట్లతో ఐదో స్థానంలో ఉన్నాయని తెలిపారు, రాష్ట్రంలో నిధుల సమీకరణను మరింత పెంచి, ప్రభుత్వం నిర్దేశించిన రూ.2,500 కోట్ల లక్ష్యాన్ని చేరుకోవడానికి సమష్టి కృషి అవసరమని అన్నారు, కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2026 నవంబర్ 11న విడుదల చేసిన ముసాయిదా సవరణలు కూడా హెరిఫ్ ఏర్పాటుకు ప్రాధాన్యతను చేకూరుస్తున్నాయని ఛైర్మన్ తెలిపారు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ప్రభుత్వ నిధులతో నడిచే విశ్వ విద్యాలయాల్లో పరిశోధన, ఆవిష్కరణలు, అభివృద్ధి ప్రాజెక్టులకు అర్హమైన నిధులను వినియోగించే అంశాన్ని ఈ ముసాయిదా సవరణలు ప్రతిపాదిస్తున్నాయని వివరించారు, ఈ అవకాశాలను తెలంగాణలోని విశ్వ విద్యాలయాలు సద్వినియోగం చేసుకునేలా హెరిఫ్ పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థలు, విద్యాసంస్థల మధ్య సమన్వయ వేదికగా పనిచేస్తుందని చెప్పారు.

హెరిఫ్ ప్రధాన కార్యాచరణ రంగాలు

పరిశ్రమలు, విశ్వ విద్యాలయాలు ప్రభుత్వం మధ్య సమన్వయం:

పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థలు నిధులు, సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనా సహకారం, నిపుణుల మార్గదర్శకత్వం అందిస్తాయి. విశ్వ విద్యాలయాలు అధ్యాపకుల నైపుణ్యం, పరిశోధనా సామర్థ్యం, మేధో సంపత్తి, విద్యార్థుల ప్రతిభను అందిస్తాయి. ప్రభుత్వం, ఉన్నత విద్యా మండలి విధానపరమైన మార్గదర్శకత్వం, సంస్థల మధ్య సమన్వయం, అవసరమైన సహకారం అందిస్తాయి.

మౌలిక సదుపాయాలు విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి:

ఆధునిక ప్రయోగశాలలు, డిజిటల్ సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్య కేంద్రాలు, అధ్యాపకుల శిక్షణ, ప్రతిభావంతులైన మరియు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉపకార వేతనాలు, పరిశ్రమల్లో శిక్షణ, నూతన వ్యాపార సంస్థలకు ప్రోత్సాహం వంటి కార్యక్రమాలకు నిధులను సమీకరించనున్నారు.

విద్యా సామాజిక బాధ్యత:

కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యత ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడినట్లే, విశ్వ విద్యాలయాలు కూడా తమ జ్ఞానం, పరిశోధన, నైపుణ్యాలను సమాజ అవసరాలకు అనుగుణంగా వినియోగించాలి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, శాస్త్రీయ అవగాహన, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు విద్యావకాశాలు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో విశ్వ విద్యాలయాలు క్రియాశీలకంగా పనిచేయాలి, ఇదే విద్యా సామాజిక బాధ్యత ప్రధాన భావన, కార్పొరేట్ సామాజిక బాధ్యత ద్వారా పరిశ్రమల వనరులను ఉన్నత విద్యకు అనుసంధానించడం, విద్యా సామాజిక బాధ్యత ద్వారా విశ్వ విద్యాలయాల జ్ఞానాన్ని సమాజానికి చేరవేయడం హెరిఫ్ ప్రధాన ఉద్దేశమని ప్రొఫెసర్ వి. బాలకృష్ణ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ విశ్వ విద్యాలయాలను బలోపేతం చేసి, పరిశోధన, ఆవిష్కరణలకు కొత్త అవకాశాలు కల్పించడంతో పాటు, ఉన్నత విద్యను సమాజ అభివృద్ధికి మరింత చేరువ చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు

కేసీఆర్ దీక్షతోనే ఉద్యమం ఉవ్వెత్తున లేచి తెలంగాణ ఏర్పడింది

- బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ కన్నోజు రామకృష్ణ



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 25 :కెసిఆర్ దీక్షా దివస్ స్ఫూర్తితోనే ప్రపంచానికి తెలంగాణ చరిత్ర తెలియజేసిందని మిలియన్ మార్చ్ లాంటి ఉద్యమం కేసీఆర్ నాయకత్వంలో చేసిన సకల జనుల సమ్మేలాంటి ఎన్నో ఉద్యమాలతో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దిగి వచ్చి డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభించినట్లు ప్రకటించిందని జూన్ రెండున తెలంగాణ ఏర్పడిందని బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ నియోజకవర్గ కన్నోజు కన్వీనర్ రామకృష్ణ అన్నారు.ఈ సందర్భంగా నవంబర్ 29న అలుగునూర్‌లో జరిగే దీక్షా దివస్ స్ఫూర్తి సభకు హుస్నాబాద్ నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.యావత్ తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి, ప్రత్యేక రాష్ట్ర సాధన పోరాటానికి కొత్త ఊపునిచ్చింది కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష అని అన్నారు.నేటి యువతకు కేసీఆర్ ఉద్యమ చరిత్ర, పోరాట పటిమ, అకుంఠిత దీక్ష, తెలంగాణ సాధనలో జరిగిన త్యాగాలను తెలియజేయడమే దీక్షా దివస్ స్ఫూర్తి సభ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

నవంబర్ 29న కరీంనగర్ జిల్లా అలుగునూర్‌లో నిర్వహించనున్న దీక్షా దివస్ స్ఫూర్తి సభను విజయవంతం చేయాలన్నారు.

రజక సంఘం గ్రామ అధ్యక్షుడిగా రాచకొండ కనకయ్య



కుకునూరుపల్లి, నవంబర్ 25, విజన్ ఆంధ్ర: కుకునూరుపల్లి గ్రామ రజక సంఘం నూతన అధ్యక్షుడిగా బుధవారం రాచకొండ కనకయ్యను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, క్యాషియర్‌గా ఎలగారి భాస్కర్‌ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షుడు ఎలగారి బాలయ్య, మాజీ అధ్యక్షుడు ఎలగారి పెద్ద కనకయ్య, ఉపాధ్యక్షుడు చిన్న కనకయ్య, టీఆర్ఆర్ఎస్ మండల అధ్యక్షుడు సందిలా రమేష్, రాచకొండ శ్రీనివాస్, సందిలా మల్లేశం, ఎలగారి ఆంజనేయులు, ఎలగారి సత్తయ్య, స్వామి, గణేష్, భూపాల్, జగన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలే ధ్యేయం..

-భిక్కనూరు సొసైటీ అడుగులు!

-తొలి సమావేశంలో రైతు ప్రయోజనాలపై చర్చ..

-ఎరువులు, విత్తనాల లభ్యతకు ప్రాధాన్యం



భిక్కనూరు, నవంబర్ 25 (విజన్ ఆంధ్ర) : రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయ రంగానికి మరింత చేయూత అందించడమే లక్ష్యంగా భిక్కనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గం కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో పాలకవర్గం తొలి సమావేశాన్ని నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు లింగాల రాజబాబు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రైతుల అవసరాలు, వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

ప్రధానంగా రైతులకు సాగు సమయంలో ఎరువులు, విత్తనాల కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. రైతులకు అవసరమైన వ్యవసాయ ఉత్పాదకాలు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, సహకార సంఘం ద్వారా అందించే సేవల్లో జాప్యం లేకుండా చూడాలని నిర్ణయించారు. రైతులు కార్యాలయం చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా వారి అవసరాలకు అనుగుణంగా సేవలు అందించడంపై దృష్టి సారించారు.

ఈ సందర్భంగా అధ్యక్షుడు లింగాల రాజబాబు గౌడ్ మాట్లాడుతూ.. రైతుల అభ్యున్నతే తమ పాలకవర్గం ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తామని, సహకార సంఘం ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేలా కార్యాచరణ చేపడతామని తెలిపారు. పాలకవర్గ సభ్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి ఎం. రాజు, సిబ్బంది పసుల రవికిరణ్, బాసం స్వామి, జె.పి. ప్రదీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.